సూర్య నేటి దినపత్రిక
www.suryaa.com
ఆదివారం 06 అక్టోబరు 2024 పేజీలు 8
గుంటూరు పల్నాడు

# మునిసిపల్ పనితీరులో మార్పు రావాలి






- 15 రోజుల్లో డంపింగ్ యార్డ్ సమస్య పరిష్కరించాలి
- పారిశుద్ధ్య పనులను మరింత వేగవంతం చేయండి
- నీటి కులాయిల అవసరాలపై సర్వే చేయించండి
- తెనాలి మున్సిపాలిటీ రివ్యూ మీటింగ్‌లో కేంద్ర మంత్రి పెమ్మసాని

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** ప్రజా సమస్యలను పరిష్కరించడానికి ప్రజలు కూటమి ప్రభుత్వాన్ని ఎన్నుకున్నారని , డాగ్స్ (కుక్కలు) సర్జరీలు, పారిశుద్ధ్య సమస్యల పరిష్కారం, నీటి కులాయిల ఏర్పాటు, డంపింగ్ యార్డ్ తొలగింపు తదితరాలపై అధికారులకు నిర్దేశించిన సమయంలో పరిష్కారాలు చూపాలి అని కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. శనివారం తెనాలి పురపాలక సంఘం కార్యాలయంలో తెనాలి మున్సిపాలిటీ అభివృద్ధి కార్యక్రమాలపై కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ , రాష్ట్ర పౌర సరఫరాలు , వినియోగదారుల వ్యవహారాల శాఖా మాత్యులు నాదెండ్ల మనోహర్, జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి , సబ్ కలెక్టర్ సంజయ్ సింహా , మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ , మున్సిపల్ ఛైర్ పర్సన్ తాడిబోయిన రాధిక లతో కలిసి తెనాలి మున్సిపాలిటీ అధికారులతో శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో భాగంగా తెనాలి పట్టణంలోని పారిశుద్ధ్య సమస్యలు, డ్రైనేజీ ఇబ్బందులు తదితరాల వివరాలను పెమ్మసాని తెనాలి మున్సిపాలిటీ కమిషనర్ శేషన్నను అడిగి తెలుసుకున్నారు. తొలుత నగరపాలక సంస్థ కమిషనర్ పట్టణ విస్తీర్ణం, జనాభా, ఇళ్లు, రోడ్లు, డ్రైన్లు, త్రాగునీటి సరఫరా, పారిశుధ్య నిర్వహణ, వీధి కుక్కలకు కుటుంబ నియంత్రణ చర్యలు, ఆదాయ, వ్యయాలు, ఆయా విభాగాల సిబ్బంది, అధికారుల వారీగా ప్రస్తుత పరిస్థితిపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా కమిషనర్ వివరించారు. ఈ సందర్భంగా కేంద్ర సహాయ మంత్రి

మిగతా 3లో..

# పరిసరాల పరిశుభ్రత, భద్రత పై దృష్టి

## సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్





**గుంటూరు (మెడికల్) :** ప్రభుత్వ ఆసుపత్రిని పరిశుభ్రంగా ఉంచి రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించ డంతోపాటు, వారి భద్రతపై ప్రత్యేక దృష్టి పెడుతున్నట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ చెప్పారు. ఆసుపత్రి పరిసరాల్లో ఆక్రమణలను నగరపాలక సంస్థ అధికారులు, పోలీసు అధికారులు సమన్వయంతో శనివారం తొలగించారని తెలిపారు. చిరు వ్యాపారుల పై తమకు ఎలాంటి కోపం లేదని ఆయన స్పష్టం చేశారు. ప్రతిరోజు ఆసుపత్రి కి 5 వేల మంది రోగులు వస్తున్నారని వారి సహాయకులకు రక్షణ కల్పించడం, పరిసరాల ను పరిశుభ్రంగా ఉంచడం తమ బాధ్యత అన్నారు. ఆసుపత్రి బయట వ్యాపారాలు ఎక్కడైనా చేసుకోవచ్చని ఆయన చెప్పారు. గుండె, కిడ్నీ, చిన్నారుల ఆపరేషన్‌లు ప్రతి రోజు జరుగుతున్నాయని ఆయన గుర్తు చేశారు. రోగులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చేయడమే తమ ధ్యేయమన్నారు ఆసుపత్రి చుట్టూ ఆటోలు ద్విచక్ర వాహనాలతో నిండిపోయి రోగులకు, వారి సహాయకులకు ఇబ్బందులు గురిచేస్తున్నాయన్నారు. ఆసుపత్రి లో అపరిశుభ్రత వాతావరణం నెలకొనడం వలన అనారోగ్యం వ్యాపిస్తోందని, గతంలో ఒక ఎలుక చిన్నారిని కొరికి మృత్యువాత పడిన సంఘటన మన కళ్ళముందే జరిగిందని గుర్తు చేసారు. అప్పటిలో ముఖ్యమంత్రి ఆదేశాలతో ఆక్రమణాలను తొలగించారని ఆయన చెప్పారు. కొంత కాలానికి మళ్లీ వ్యాపారస్తులు యధా ప్రకారం ఆక్రమణలకు పాల్పడ్డారని ఆయన పేర్కొన్నారు. కలకత్తా ప్రభుత్వ ఆసుపత్రి లో బయట వ్యక్తులు ప్రవేశించి ఒక మహిళ డాక్టర్ ను అత్యాచారం, హత్య చేశారన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావతం కాకుండా ఉండేందుకు రోగులకు, వైద్యులకు రక్షణ చర్యలు చేపట్టామన్నారు. ఆసుపత్రి బయట ఆసాంఘిక వ్యక్తులు బయట తిరగడమే కాకుండా ఆసుపత్రి లోపల కు వచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని ఫిర్యాదులు వస్తున్నాయని ఆయన అన్నారు అదేవిధంగా ట్రాఫిక్ వ్యవస్థ కూడా అస్తవ్యస్తంగా మారిందని, దీనిని సరిదిద్ధేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. ఆస్పత్రి బయటనే పార్కింగ్ చేసే విధంగా చర్యలు తీసుకుంటామని ఆయన వెల్లడించారు.



## శ్రీ కాశీ అన్నపూర్ణాదేవి అలంకరణలో దర్శనమిచ్చిన శ్రీ మహంకాళి అమ్మవారు



**దుగ్గిరాల, మేజర్ న్యూస్:** దుగ్గిరాల మండల పరిధిలోని కంఠంరాజు కొండూరు గ్రామంలో గల శ్రీ మహంకాళి అమ్మవారు శనివారం శ్రీ కాశి అన్నపూర్ణ దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. దసరా నవరాత్రుల సందర్భంగా శ్రీ మహంకాళి అమ్మవారిని ఆలయ పూజారులు శ్రీ కాశి అన్నపూర్ణా దేవిగా అలంకరించటంతో భక్తులకు శ్రీ కాశి అన్నపూర్ణాదేవిగా దర్శనమిచ్చారు. మహిళలు భక్తులు, ప్రజలు దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## 'ప్రజాసమస్యల పరిష్కారమే లక్ష్యం: ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్



**తుళ్లూరు, మేజర్ న్యూస్** ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రాజధాని అమరావతి పరిధిలోని తుళ్లూరులో శనివారం నిర్వహించిన 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక'కు వినతులు వెల్లువెత్తాయి. మండలంలోని వివిధ గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు అర్జీలు చేతబట్టుకొని వచ్చారు. స్థానిక అయ్యప్ప స్వామి కల్యాణ మండపంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ ఆర్జీలను స్వీకరించారు. ఆర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని ఎమ్మెల్యే చెప్పారు.అర్జీల స్వీకరణలో టిడిపి నాయకులు కాటా అప్పారావు, తెలుగు యువత మండల అధ్యక్షులు మూల్పూరి నరేష్ నెలకుదుటి చందు, తదితరులు సహకరించారు.

## టీటీడీ అక్రమార్కులు పైచర్యలు తీసుకోవాలి .మాజీ మంత్రి డొక్కా



**తుళ్లూరు మేజర్ న్యూస్:** గత ఐదేళ్లు టిటిడిలో కీలకంగా వ్యవహరించి పలు అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని మాజీ మంత్రి డొక్కా మాణిక్య వర ప్రసాద్ పేర్కొన్నారు.శనివారం మండల పరిధిలోని వెంకటపాలెం లోని శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం సమీపంలో డొక్కామాణిక్య వర ప్రసాద్ మాట్లాడారు. టిటిడిలో కీలక భూమిక పోషించినపెద్దలు కొంతమంది విశాఖ వద్ద అన్నవరం, రామవరం, మధుపాకలో పెద్దఎత్తున పొలాలు కొన్నారని,లడ్డూ లో జరిగిన అక్రమాల కారణంగా వచ్చిన సొమ్ముతో కొన్నారా.. లేక సొంత ఆస్తులతో కొన్నారా..అనేది తేల్చాలన్నారు.లడ్డూ లో కల్తీ జరిగిందనేది వాస్తవమని,నాసిరకం లడ్డూ లను సరఫరా చేశారని తెలిపారు. అసైన్డ్ రైతులందరికీ త్వరితగతినకౌలు అందేలాచూడాలన్నారు.కార్యక్రమంలో జమ్ముల శ్రీనివాసరావు,భోగినేని అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శారదాదేవి శరన్నవరాత్ర యాగోత్సవములు



**తెనాలి మేజర్ న్యూస్ :** స్థానిక రామలింగేశ్వరపేటలోని తోట వారి వీధి 2 లో శ్రీ కంచి కామకోటి పీఠా దిశ్వరుల దివ్య అనుగ్రహంతో శ్రీశ్రీశ్రీ చంద్రశేఖర గురుపాదు కాపీఠం శ్రీ శారద దేవిశరన్నవరాత్రయాగోత్సవములు శ్రీ శ్రీ శ్రీ చంద్ర శే ఖరేంద్ర సరస్వతి శరన్నవరాత్ర వేద శాస్త్ర విధ్వన్మమహాసభ మందిరంలోకీ,, శే,, శ్రీ విష్ణుభట్ల శ్రీరామచంద్ర పొండరీక యాజలు, అనుగ్రహంతో వేద పురుష సమారాధన బ్రహ్మశ్రీ వేదమూర్తులు విష్ణుభట్ల ఆంజనేయ చయనులు, నిర్వహణలో ఈనెల మూడవ తారీకు నుండి శరన్నవరాత్రోత్సవములు ఘనంగా నిర్వహిస్తున్నామని, నిర్వాహకులైన విష్ణుభట్ల యజ్ఞనారాయణ శర్మ తెలిపారు

## మహిళా చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి



**తుళ్లూరు మేజర్ న్యూస్:** మహిళా చట్టాల,ద్వారారక్షణ పొందే అవకాశాలపై అవగాహన కలిగి ఉండాలని రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ సభ్య కార్యదర్శి,జిల్లా, సెషన్స్ న్యాయమూర్తి ఎం బబిత అన్నారు. జాతీయ న్యాయ సేవాధికార సంస్థ వారి ఆదేశాల మేరకు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ కార్యనిర్వాహక అధ్యక్షుల ఆదేశాలతో జాతీయ మహిళా కమిషన్,రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం తుళ్లూరు లోని ఎంపిడివో కార్యాలములో గుంటూరు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా మహిళా సాధికారత పై న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. గుంటూరు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షులు వైవి ఎస్‌బిజి పార్ధసారధి మాట్లాడుతూ, మహిళలు తమ హక్కుల రక్షణకు, సంక్షేమ పథకాల లబ్ధిని పొందుటకు అవసరమైన న్యాయ సలహాలు, సహాయాలను జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా పొందవచ్చని అన్నారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# యువ మేధో శక్తులను పరిశోధనల వైపు మళ్లించాలి..



**గుంటూరు, మేజర్ న్యూస్:** యువ మేధో శక్తులైన విద్యార్థులందరినీ పరిశోధనల వైపు మళ్లించాలని కర్ణాటక - హసన్ ప్రాంతంలోని ఎమ్ఈ - ఆర్ఐఐఎస్ఈ ఫౌండేషన్ సీఈవో, మల్నాడ్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ కార్పొరేట్ అఫైర్స్ డీన్, ప్రొఫెసర్ డాక్టర్ ఏ. గీతా కిరణ్ అన్నారు. చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని ఆఫీస్ ఆఫ్ డీన్ - అకడమిక్స్, అసెస్‌మెంట్ అండ్ అవార్డ్స్ ఆధ్వర్యంలో మూడో సంవత్సరం బీటెక్ విద్యార్థుల కోసం "ఇగ్నైటింగ్ యంగ్ మైండ్స్ ఫర్ రీసెర్చ్" ప్రోగ్రామ్‌ను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని విద్యార్థుల్లో ఇంటర్ - డిసిప్లినరీ పరిశోధన సామర్థ్యాన్ని పెంపొందించే ఉద్దేశ్యంతో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ ఏ.గీతా కిరణ్ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో పరిశోధనలకు రోజు రోజుకు ప్రాధాన్యత మరింత పెరుగుతుందన్నారు. కార్యక్రమానికి మరో ముఖ్య అతిథిగా హాజరైన విజ్ఞాన్స్ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ మాట్లాడుతూ సాంకేతిక శిబిరాలు, వర్క్‌షాప్‌లు, సైన్స్ ఫెయిర్లు యువతలో ఆవిష్కరణలపై ఆసక్తిని పెంచుతాయన్నారు. సైన్స్ మరియు టెక్నాలజీకి సంబంధించిన ప్రాజెక్ట్‌లు యువతలోని సృజనాత్మకతను వెలికి తీసేందుకు అనువుగా ఉంటాయన్నారు. ఈ తరహా కార్యక్రమాలు విద్యార్థులకు తమ ఆలోచనలను ఆచరణలోకి తెచ్చే అవకాశం ఇస్తాయన్నారు. పరిశోధనకు కావలసిన ఆర్థిక వనరులు, వేతనాలు అందించడం ద్వారా యువతను పరిశోధన వైపు ప్రోత్సహించవచ్చుననన్నారు. పరిశోధన వలన సమాజానికి కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించడం కూడా చాల కీలకమన్నారు. సైన్స్, ఇంజనీరింగ్, వైద్య రంగం, ఆర్థిక రంగం తదితర రంగాలలో పరిశోధన ఎంత ముఖ్యమైందో తెలియజేసి, యువతను ఆ దిశగా ముందుకు నడిపించాలన్నారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మళ్లీ పారేపల్లికే స్వర్ణకార సంఘ అధ్యక్ష పగ్గాలు

**మంగళగిరి మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ స్వర్ణకార సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షుడిగా పారేపల్లి మహేష్ ని శనివారం ఆంధ్రప్రదేశ్ స్వర్ణకార సంఘం అధ్యక్షుడు కర్రి వేణు మాధవ్ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో స్టీరింగ్ కమిటీ సభ్యులు ధనాలకోట శ్రీనివాసరావు (వాసు), పంచుమర్తి శ్రీనివాసరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు కణితి శ్రీనివాసరావు, కర్రి రాఘవేంద్ర, అధికార ప్రతినిధి పి సాయికిరణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గుంటూరు జిల్లా స్వర్ణకార సంఘం అధ్యక్షుడు పారేపల్లి మహేష్ మాట్లాడుతూ గత ఎనిమిది సంవత్సరాలుగా గుంటూరు జిల్లా అధ్యక్షుడిగా స్వర్ణకార కార్పొరేషన్ కోసం రెండుసార్లు దీక్షలు చేసిన ఫలితంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం స్వర్ణకారులకు ప్రత్యేక కార్పొరేషన్ హామీ ఇచ్చిందన్నారు. రాష్ట్ర రాజధాని ప్రాంతమైన గుంటూరు జిల్లాలో ప్రాధాన్యత ఉన్న జిల్లా స్వర్ణకార సంఘం అధ్యక్షుడిగా మరోసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు రాష్ట్ర అధ్యక్షుడు కర్రి వేణు మాధవ్ కి రాష్ట్ర కమిటీకి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కొల్లి లక్ష్మీ గిరిధర్ రావు, మంగళగిరిలోని రాష్ట్ర నాయకులకి తాను చేసే ప్రతి కార్యక్రమానికి సహకరించి, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న



స్వర్ణకార సోదరులకు పారేపల్లి మహేష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. స్వర్ణకార సమస్యల పరిష్కారానికై త్వరలో గుంటూరు జిల్లా పూర్తిస్థాయి స్వర్ణకార కమిటీని నియమిస్తానని, గుంటూరు జిల్లాలో ఉన్న అన్ని స్వర్ణకార సంఘాలకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న స్వర్ణకారులందరికీ అన్నివేళలా అందుబాటులో ఉంటానన్నారు. ఎటువంటి సమస్య వచ్చినా తనను ఎప్పుడైనా సంప్రదించవచ్చని స్వర్ణకార సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పారేపల్లి మహేష్ అన్నారు.

## మహా రుద్రాభిషేకం పోస్టర్ విడుదల చేసిన బిజెపి నాయకులు..



**గుంటూరు, మేజర్ న్యూస్:** మహా రుద్రాభిషేకం నిర్వాహకురాలు గాయత్రి బెహరా, హిందూ సంఘాల నాయకులు ఆంధ్రప్రదేశ్ హైందవ డెవలప్మెంట్ సొసైటీ,జూపూడి రంగరాజు, జనసేన నాయకులు అడప మాణిక్యాలరావు, ఆధ్వర్యంలో గత కొన్ని సంవత్సరాలుగా నిర్వహిస్తున్న మహా రుద్రాభిషేక కార్యక్రమం కు సంబంధించిన పోస్టర్లను భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు జూపూడి రంగరాజు జనసేన నాయకులు మాణిక్యాలరావు హిందూ సంఘాల నేతలు బ్రాడీపేటలోని బృందావనం కళ్యాణ మండపంలో పోస్టర్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా జూపూడి రంగరాజు మాట్లాడుతూ శివకేశవులకు ఇష్టమైన కార్తీక మాసంలో ఆంధ్రప్రదేశ్ హైందవ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో గత కొన్ని సంవత్సరాలుగా మహా రుద్రాభిషేకాన్ని నిర్వహిస్తున్నారని ఈ కార్యక్రమానికి అఘోర్ అఖడా ఉత్తరాధికారి రాజేష్ నాథ్ జీ ఉజ్జయిని నిర్వాహకుల చేతుల మీదగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తారని తెలిపారు. మహా రుద్రాభిషేక నిర్వాహకురాలు గాయత్రి బెహరా విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర నాయకులు చిరుమామిళ్ల గోపికృష్ణ జనసేన నాయకులు అడపా మాణిక్యాలరావు, కళ్యాణ్ ఆంధ్రప్రదేశ్ హైందవ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షులు అనిల్ బెహరా సాయి, శశాంక్ శర్మ, ఉపేంద్ర మేళం స్వరూపరాజు, సాదు రామకృష్ణ శివశక్తి రాష్ట్ర నాయకురాలు లక్ష్మీ రామానుజ దాసి గుడి బడి నాయకులు రామరాజు త్రికోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం మహిళలకు రక్షణ కల్పించడం లో పూర్తిగా విఫలమైంది... వైఎస్ఆర్సిపి జిల్లా అధికార ప్రతినిధి గేరా సుబ్బయ్య



**పొన్నూరు మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వంలో మహిళలకు రక్షణ కరువైందని వైఎస్ఆర్సిపి జిల్లా అధికార ప్రతినిధి గేరా సుబ్బయ్య ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక ఆయన పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చిత్తూరు జిల్లా పుంగనూరు పట్టణంలోని ఉబేదుల్లా కాంపౌండ్ లో ఇటీవల కిడ్నాప్ కు గురై హత్య కావించబడ్డ చిన్నారి అశ్వియా అంజుమ్(7) కుటుంబాన్ని కూటమి ప్రభుత్వ రాష్ట్ర హెూం మంత్రి ఇప్పటివరకు పరామర్శించకపోవడం సిగ్గుచేటన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వానికి ప్రజలు పట్టం కట్టింది వారు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను చూసి మాత్రమేనని, కానీ దాన్ని అమలుపరచడంలో విఫలమైన కూటమి ప్రభుత్వం ప్రజల దృష్టి నీ పక్క దారి పట్టించేందుకు రక రకాల సాకులు చెబుతున్నారే తప్ప హామీలను అమలు చేయాలని చిత్తశుద్ధి వారికి లేదని ఆయన పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన నాలుగు నెలలోనే కూటమి ప్రభుత్వం పై రాష్ట్ర ప్రజలకు నమ్మకం పోయిందని, ఎప్పుడు ఎన్నికలు వచ్చినా వైయస్సార్ పార్టీ అధికారం లోకి రావటం , వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావడం తధ్యమని ఆయన జోష్యం చెప్పారు.

## ఫిరంగిపురం పంచాయతీ కార్యదర్శిగా ఏకే బాబు



**ఫిరంగిపురం మేజర్ న్యూస్:** ఫిరంగి పురం పంచాయతీ నూతన కార్యద ర్శిగా ఏకే బాబు బాధ్యతలు స్వీకరిం చారు. ఇప్పటి వరకు ఆయన ఫిరంగిపురం మండలంలోని అమీనా బాద్ పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహించారు. బదిలీలలో భాగంగా ఫిరంగిపురం కార్యదర్శిగా వచ్చారు. ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలు పరిష్కరిస్తానన్నారు.ఈ సందర్భంగా కార్యదర్శి వి పలువురు అభినందించారు.

## వరద బాధితులకు స్కాట్స్ అండ్ గైడ్స్ విద్యార్థుల విరాళాల సేకరణ



**తుళ్లూరు మేజర్ న్యూస్:** భారత్ స్కాట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు వరద బాధితుల కోసం విరాళాలు సేకరించారు. మండల పరిధిలోని రాయపూడిలోని శ్రీ కృష్ణదేవరాయ జిల్లా పరిషత్ హైస్కూల్ కు చెందిన శివాజీ భారత స్కాట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు వరద బాధితుల సాయం కోసం రూ 20 వేలువిరాళాలుసేకరించారు.ప్రధానోపాధ్యాయులు కె శ్రీనివాసరావు ఆధ్వర్యంలో స్కాట్ మాస్టర్ వనిమిరెడ్డి విజయ్ కుమార్,ఆంగ్ల ఉపాధ్యాయులుపీరూసాహెబ్, స్కాట్ విద్యార్థులు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ని కలిసి డిడిని అందజేశారు. విద్యార్థులలో సేవా భావం, దాతృత్వం,తోటివారి పట్ల దయ, కరుణా,మానవతా విలువలు,సమాజం పట్ల బాధ్యత,నిబద్దత తో మెలిగేందుకు సేవా కార్యక్రమాలు దోహద పడతాయని విద్యార్థులను లోకేష్ అభినందించారు.

## మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో తాగునీటి బోర్లకు మరమ్మతులు



**మంగళగిరి, మేజర్ న్యూస్:** విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో మంగళగిరి మండలం నవులూరు గ్రామంలోని వివిధ కాలనీలలో శనివారం తాగునీటి బోర్లకు ఎంటీఎంసీ సిబ్బంది మరమ్మతులు చేపట్టారు. ఉడా కాలనీ, ఎం ఎస్ఎస్ కాలనీలోని తాగునీటి బోర్లు మరమ్మతులకు రావడంతో తాగునీటి సమస్య ఏర్పడింది. ఈ విషయాన్ని స్థానిక నాయకులు మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన మంత్రి నారా లోకేష్ వెంటనే మరమ్మతులు చేపట్టాలని ఎంటీఎంసీ సిబ్బంది ఆదేశించడంతో యుద్ధప్రతిపదికన మరమ్మతులు చేయించారు. దీనితో స్థానిక ప్రజలు మంత్రి నారా లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## శరన్నవరాత్రి శోభలో ఆలయాలు



**తెనాలి టౌన్ న్యూస్:** పట్టణం లోని వివిధ ఆలయాల్లో, శ్రీ దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు.స్థానిక రామస్వామి పేటలో వేంచేసి ఉన్న శ్రీ పట్టాభి రామస్వామి వారి దేవస్థానం లో శ్రీ అష్టలక్ష్మీ సహిత దుర్గా దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మూడో రోజు శ్రీ ధాన్య లక్ష్మీ దేవి అమ్మవారు దర్శనమిచ్చారు. శనివారం జరిగిన అమ్మవారి పూజలో, నాగరాజు, మౌనిక దంపతులతో పాటు, వారి కుటుంబం సభ్యులు పాల్గొన్నారు. ఆలయ కార్యనిర్వహణాధికారి మల్లీశ్వరి, పర్యవేక్షనలో భక్తులు శ్రీ అమ్మవారిని దర్శించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## స్కిల్ డెవలప్మెంట్ సర్వేను పరిశీలించిన ప్రిన్సిపల్ సెక్రెటరీ డాక్టర్ కళ్యాణ్



**దుగ్గిరాల, మేజర్ న్యూస్..** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకం గా చేపట్టిన స్కిల్ డెవల ప్మెంట్ సర్వేను సంస్థ ప్రిన్సిపల్ సెక్రటరీ ఓఎస్డి డాక్టర్ కళ్యాణ్ శనివారం పరిశీలించారు .మండల కేంద్రం దుగ్గిరాల లోని అలీనగర్లో జరుగుతున్నటువంటి ఎన్యుమరేషన్. తనిఖీని నిర్వహించారు .గ్రామంలో ఎన్యుమరేటర్లు. నిర్వహిస్తున్నటువంటి సర్వే యాప్ లో నమోదు తదితర అంశాలను పరిశీలించారు .ప్రజలతో డాక్టర్ కళ్యాణ్, దుగ్గిరాల ఎంపీడీవో శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు స్కిల్ సర్వ్ కి సహకరించాలని కోరారు .సర్వే జరుగుతున్న విధానాన్ని స్థానిక అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో. ఎన్యుమరేషన్ నిర్వహిస్తున్న సచివాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించి సర్వే వివరాలు అడిగి తెలుసుకున్నారు . సర్వే చేస్తున్నప్పుడు ఎదురవుతున్న సమస్యలు అడిగి తెలుసుకుని తగిన పరిష్కారాలను సూచించారు. ఏపీ ఎస్ ఎస్ ఐ డి మేనేజర్ ఎంపీడీవో ఏ .శ్రీనివాసరావు ,ఈవో పీఆర్డి జవహర్లాల్ నెహ్రూ పంచాయతీ కార్యదర్శి వివేకానంద పలువురు అధికారులు సర్వే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మండల అభివృద్ధి పై, అధికార యంత్రాంగానికి ఆదేశాలు:పెమ్మసాని



**తెనాలి మేజర్ న్యూస్:** కేంద్ర గ్రామీణాభివృద్ధి మరియు కమ్యూనికేషన్స్ శాఖ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్,రాష్ట్ర ఆహార,పౌరసరఫరాల మరియు వినియోగదారుల వ్యవహారాల శాఖామంత్రి నాదెండ్ల మనోహర్, శనివారం మధ్యాహ్నం తెనాలి ఎంపీడీవో కార్యలయంలో మండల పరిధిలోని అభివృద్ధి కార్యక్రమాలపై అధికారులతో రివ్యూ మీటింగ్ నిర్వహించారు.ఈ సందర్భముగా పెమ్మసాని మాట్లాడుతూ,గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు, తమ ప్రభుత్వం కట్టుబడివుందని, పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రిఆలపాటి రాజేంద్రప్రసాద్ ,కలెక్టర్ నాగలక్ష్మి ,సబ్ కలెక్టర్ సంజనా సింహ్,మరియు అధికార యంత్రాంగం పాల్గొన్నారు.

## వడ్రాణం మార్కండేయ బాబు నియామకం పట్ల హర్షం వెలిబుచ్చిన జనసేన నేతలు

**గుంటూరు మేజర్ న్యూస్:** గుంటూరు పట్టణంలోని జనసేన పార్టి రాష్ట్ర కార్యదర్శి పొన్నూరు నియోజకవర్గం జనసేన పార్టి సమన్వయకర్త మాకు అత్యంత ఆత్మీయులు, మాశ్రేయోభిలాషి, నిత్యాకృషివలుడు, వివాదరహితుడు వడ్రాణం మార్కండేయ బాబుని మర్యాద పూర్వకంగా వారి స్వగృహంలో కలిసిన ప్రత్తిపాడు నియోజకవర్గం జనసేన పార్టి సమన్వయకర్త కొర్రపాటి నాగేశ్వరరావు , జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పు వెంకటరత్తయ్య , యర్ర బాబు , ముట్లూరు గ్రామ జనసేన పార్టి నాయకులు పత్తి పాపారావు గంగిశెట్టి వెంకట్ , పత్తి తంబి , మాజి యం. పి. టి.సి సభ్యులు ఏనుముల రాంబాబు , చోప్పరపు ప్రవీణ్ , తదితరులు కలిసి అభినందనలు తెలియజేశారు . ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ డెవలప్మెంట్ కార్పోరేషన్ సభ్యులు గా ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా ఆయనను కలిసి కృతజ్ఞతలు తెలియజేసి భవిష్యత్తులో మీరు మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## బాలికల క్రీడా పోటీలు ప్రారంభించిన నగర కమిషనర్

**(గుంటూరు ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్)** శ్రీచైతన్య విద్యాసంస్థల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విద్యార్థినీల ఆటల పోటీలను శనివారం బృందవన్ గార్డెన్స్ లోని శ్రీ చైతన్య టెక్నో స్కూలు లో గుంటూరు నగర పాలక కమీషనర్ పులి శ్రీనివాసరావు ప్రారంబించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లడుతూ స్త్రీ శక్తి అపారమైనదని, అన్ని రంగాలలో ఉన్నత స్థానాలలో మహిళలు రాణిస్తున్నారు. చదువుకునే దశ నుండే ఉన్నత శిఖరాల్లో ఉన్న మహిళలను బాలికలు ఆదర్శంగా తీసుకోని కోరారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదం చేస్తాయని, చదువు ఒత్తిడిని క్రీడలు తగ్గిస్తాయి అన్నారు. ఉన్నత చదువులతో పాటు క్రీడల్లోనూ విద్యార్థి దశ నుండే అందరూ రాణించాలని అశభావన్నీ వ్యక్తం చేశారు . శ్రీ చైతన్య ఆధ్వర్యంలో క్రికెట్, షటిల్, వాలి బాల్, కబడ్డి, కోకో, 100 మీటర్ల పరుగు, త్రో బాల్ మొదలగు అటాలు ఆడిస్తు విద్యాతో పాటు విద్యార్థులను క్రీడలలో కూడ ప్రోత్సహించటం మంచి పరిణామంగా బావిస్తూ యాజమాన్యాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఏజియమ్ ఈమని దుర్గా



ప్రసాద్, డీన్స్ కిషోర్, చంద్రశేఖర్, సురేష్ మరియు సాయి ఆదిత్య స్కూలు డైరెక్టర్లు రవింద్ర బాబ, రామోహన్ రావు జోనల్ ప్రిన్సిపాల్ శాంత తదితరులు పాల్గొన్నారు.

# జీజీహెచ్‌ని సందర్శించిన అభివృద్ధి కమిటీ

**గుంటూరు (మెడికల్) :** ప్రభుత్వ సర్వజనాసుపత్రిని రాష్ట్ర రిఫరల్ ఆసుపత్రిగా అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని సూపరింటెండెంట్ కిరణ్ కుమార్ తెలిపారు. హెచ్ డి ఎస్ కమిటీ చైర్మన్, జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, వైస్ చైర్మన్ తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు నసీర్ ఆదేశాల మేరకు ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు రామచంద్ర ప్రభు, డాక్టర్ శనక్కాయల ఉమా శంకర్ శనివారం ప్రభుత్వ ఆసుపత్రిలోని వివిధ విభాగాలను పరిశీలించి జరగాల్సిన అభివృద్ధి పై సమీక్షించారు. ఈ సందర్భంగా సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ రెండు రోజుల కిందట కలెక్టరేట్ లో కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగిన సమావేశం లో 60 అంశాలపై సమీక్ష చేశారని చెప్పారు. ఆయా అంశాల సత్వర అమలు కు తీసుకోవాల్సిన చర్యల గురించి సంబంధిత అధికారులను సంప్రదించాలని కమిటీ సభ్యులు ఆదేశించినట్లు చెప్పారు. కేంద్ర మంత్రి, ఆసుపత్రి కమిటీ ఛైర్మన్, వైస్ ఛైర్మన్లతో కూలంకుషంగా చర్చించి రోగులకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించే విధంగా



చర్యలు తీసుకుంటామన్నారు. ఆసుపత్రి పరిసర ప్రాంతాలను ఆక్రమించిన షాపులను నగరపాలక సంస్థ అధికారులు తొలగించడాన్ని సభ్యులు అభినందించారని చెప్పారు.

## మునిసిపల్ పనితీరులో మార్పు రావాలి

(మొదటిపేజీ తరువాయి)

మాట్లాడుతూ గుంతలు పడ్డ రోడ్డు ప్యాచ్ (మరమ్మతు) పనులకు గాను టెండర్లు పిలిచి, 15 రోజుల్లో పట్టణంలోని గుంతలు పూడ్చాలని మున్సిపల్ కమిషనర్, అధికారులను ఆదేశించారు. పారిశుద్ధ్య నిర్వహణకు ప్రత్యేకంగా దృష్టి సారించాలని , స్థానిక ప్రజలను కమిటీలుగా ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవాలన్నారు. వీధి కుక్కల కుటుంబ నియంత్రణకు కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలు , గౌరవ సుప్రీం కోర్టు ఉత్తర్వుల మేరకు చర్యలు తీసుకోవాలన్నారు. పట్టణంలో నీటి కుళాయిల అవసరం ఎంతమందికి ఉందనేది తెలుసుకునే విధంగా ఒక సర్వే నిర్వహించి వీలైనంత త్వరగా నీటి కుళాయిలను అందజేయాలని సూచించారు. తెనాలి పట్టణ శివారులోని డంపింగ్ యార్డ్ కు ఆనుకొని రహదారికి పక్కనే కొబ్బరి బోండాలు పడేస్తున్నారని, అవి రోడ్లపైకి జారడం వల్ల వాహనదారులు పలు ప్రమాదాలకు గురవుతున్నారన్నారు. ఎవరికైనా ప్రాణాల మీదకు వచ్చేదాకా చూస్తుండకూడదని, తక్షణమే టెండర్లు ఖరారు చేసి డంపింగ్ యార్డ్ ను, కొబ్బరి బొండాలను మరో ప్రాంతానికి తరలించాలని ఆదేశించారు. రాష్ట్ర రాష్ట్ర పౌర సరఫరాలు , వినియోగదారుల వ్యవహారాల శాఖా మాత్యులు నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ మునిసిపాలిటీ లో 450 మంది శానిటేషన్ సిబ్బంది పని చేస్తున్నారని , 19 చెత్త సేకరించే ఆటోలు అందుబాటులో వున్నాయని , ఇంటింటికి వెళ్ళి చేత్త సేకరించే 150 బండ్లు వున్నాయన్నారు. పారిశుద్ధ్య పనులకు ఇంకా 50 మంది సిబ్బంది అవసరం అని కమిషనర్ తెలియజేశారన్నారు. నవంబర్ 1 వ తేది నుండి 40 వార్డులలో ఇంటింటికి తిరిగి ఆడిట్ చేద్దామని , ఎక్కడ వాటర్ కనెక్షన్లు కావాలో అక్కడ ఏర్పాటు చేసి అవసరమైన పక్షంలో కుళాయి డిపాజిట్ మొత్తాన్ని సమాన వాయిదాలలో చెల్లించే విధంగా కౌన్సిల్ లో తీర్మానం చేద్దామన్నారు. కృష్ణా నది జలాలు ఇంటింటికి వెళ్ళేలా చేసిన పథకం సద్వినియోగం చేద్దామన్నారు. అలాగే కుక్కల కుటుంబ నియంత్రణ విషయంలో మున్సిపాలిటీ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మీ మాట్లాడుతూ శానిటేషన్ కు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని, చెత్తను తొలగించేందుకు ట్రాక్టర్లకు అద్దెకు తీసుకోవాలని , ఇప్పుడు వున్న డంప్ యార్డును ఖాళీ చేసి పర్మినెంట్ డంప్ యార్డ్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. కాలువలలోని చెత్తను తీసి అక్కడే వేయకుండా ఎప్పటికప్పుడు తరలించేలా చూడాలన్నారు. వాటర్ కనెక్షన్ లేకుండా బిల్లు వస్తున్నదని చెపుతున్నారని , మున్సిపల్ అధికారులు నవంబర్ 1 వ తేది నుండి ఇంటింటికి వెళ్ళి వెరీఫై చేయాలన్నారు. కుక్కల కుటుంబ నియంత్రణను డిసెంబర్ మాసాంతానికి పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ కు సూచించారు. సమీక్షా సమావేశంలో సీపీఓ శేషశ్రీ , తెనాలి మున్సిపల్ వైస్ చైర్మన్స్ మాలేపాటి హరిప్రసాద్ , అత్తోట నాగమణి , ఫ్లోర్ లీడర్ త్రిమూరి , మాజీ ఛైర్ పర్సన్ సయ్యద్ ఖలీదా నసీమ్, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## శాకాంబరిగా అమ్మవారి అలంకారం



**లాలుపురం, (గుంటూరు రూరల్) మేజర్ న్యూస్:** గుంటూరు రూరల్ మండలం లాలు గ్రామం లోని పలు ఆలయాల్లో దసరా శరన్నవరాత్రులు ఘనంగా జరుగుతున్నాయి. శనివారం సుంకర వారి బజారు లోని శ్రీ వెంకటేశ్వర స్వామి మందిరంలో ఏర్పాటు చేసిన అమ్మవారు శాఖాంబరిగా భక్తులకు దర్శనం ఇచ్చారు. వివిధ రకాల కూరగాయలతో అమ్మవారికి సుందరంగా అలంకారం ఏర్పాటు చేశారు. సందర్భంగా ప్రత్యేక పూజలు భజన కార్యక్రమాలను నిర్వహించారు. అలాగే ప్రసన్నాంజనేయ యూత్, శ్రీ శాంకరీ మాత ఆలయం, చెరువు కట్టమీద వేంచేసిన శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ సమేత గోపయ్య స్వామి వారి ఆలయంలో శరన్నవరాత్రులను వైభవంగా కొనసాగిస్తున్నారు. చల్లావారిపాలెం, చిన్న పలకలూరు శ్రీ పుట్టలమ్మ తల్లి, శ్రీ పోలేరమ్మ తల్లి ఆలయాలలో సామూహిక కుంకుమార్చన కార్యక్రమాలను జరుపుతున్నారు. శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.

## ఆకట్టుకున్న అష్టావధానం



**గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్:** స్థానిక సంపత్ నగర్ శ్రీ శారదా పరమేశ్వరి ఆలయం ప్రాంగణంలో శనివారం జరిగిన అష్టావధానం ప్రేక్షకులను ఆకట్టుకుంది. తొలుత ప్రిన్సిపల్ జిల్లా మరియు సెషన్స్ న్యాయమూర్తి వివిఎస్ బి జి పార్థసారథి జ్యోతి ప్రకాశం చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు ప్రముఖ సాహితీ వేత్త నల్లన్ చక్రవర్తుల సాహిత్ అవధానం నిర్వహించారు. ప్రముఖ సాహితీవేత ఆచార్య మల్లాప్రగడ శ్రీమన్నారాయణ మూర్తి సంధానకర్తగా వ్యవహరించారు. సాహితీవేత్తలు నిషిద్ధాక్షరానికి సూర్యదేవర రవికుమార్ సమస్య పూరణ కు పంతుల గాయత్రి దత్త ప తికి పోతరాజు హైమానంద్ వర్ణనకు కంచిభట్ల ఫణి రామలింగేశ్వర శర్మ వ్యస్తాక్షరానికి డాక్టర్ నారాయణ శేషుబాబు ఆశ కవిత్వానికి డాక్టర్ నల్లాన్ చక్రవర్తుల సుధా మైథిలి చందో భాషణంకు పంతులు తపస్వి ఆసు కవిత్వానికి ఎస్ వి ఎస్ లక్ష్మీనారాయణ వృశ్చికలుగా పాల్గొన్నారు ఆలయ గౌరవ ప్రతినిధి పోలిశెట్టి శ్రీహరి ప్రసాదరావు సాహితీవేత్తలను ఘనంగా సత్కరించారు

## జొన్నలగడ్డలో శరన్నవరాత్రి ఉత్సవాలు



**జొన్నలగడ్డ(గుంటూరు రూరల్) మేజర్ న్యూస్:** గుంటూరు రూరల్ మండలం జొన్నలగడ్డ గ్రామంలో దసరా శరన్నవరాత్రి మహోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా ప్రతిరోజు అమ్మవారికి ప్రత్యేక పూజలు, అలంకారాలను ఏర్పాటు చేస్తున్నారు. ఉదయం దంపతులచే పూజా కార్యక్రమం, సాయంత్రం సుహాసినిలచే సామూహిక కుంకుమార్చన అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేస్తున్నారు. పూజా కార్యక్రమంలో జొన్నలగడ్డ గ్రామ మాజీ ఉప సర్పంచ్ వంగా నవీన్ రెడ్డి దంపతులు పాల్గొన్నారు. కార్యక్రమాల లో ఉత్సవ కమిటీ సభ్యులు పర్యవేక్షిస్తున్నారు.

## మాణిక్యాలరావుకు శుభాకాంక్షలు తెలిపిన రాజ్యలక్ష్మి



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వ భాగస్వామ్యంలో ఆంధ్ర ప్రదేశ్ చర్మకార పారిశ్రామిక అభివృద్ధి సంస్థ చైర్మన్‌గా బాధ్యతలు తీసుకొని ప్రమాణ స్వీకారం చేసిన పిల్లి మాణిక్యరావును నరసరావుపేటకు చెందిన తెలుగుదేశం పార్టీ తెలుగు మహిళా రాష్ట్ర అధికార ప్రతినిధి కనుమూరి రాజ్యలక్ష్మి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బాధ్యతలు చేపట్టిన పిల్లి మాణిక్యాలరావుకు కనుమూరి రాజ్యలక్ష్మి బొకే అందజేసి ఆభాకంక్షాలు తెలియజేసారు.

## ఏ.ఎం రెడ్డి కళాశాలలో ఘనంగా దసరా సంబరాలు



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** మండలంలోని పెట్లూరివారి పాలెం సమీపంలోని ఏ.ఎం రెడ్డి స్మారక విద్యా సంస్థలనందు శనివారం దసరా సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు బతుకమ్మ ఆడారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన పలు సంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ అలరించాయి. అనంతరం కళాశాల కార్యదర్శి అట్లూరి శాంతి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ తెలుగు వారు నిర్వహించుకునే ప్రాప్రథమమైన పండుగలలో దసరా పండుగ ఒకటన్నారు. పకృతిని ప్రతిభబించే విధంగా బతుకమ్మలతో స్త్రీలు గౌరీ దేవతా మూర్తిని కొలుస్తారని చెప్పారు.ప్రతి తెలుగువారు దసరా పండుగను ఎంతో వైభంగా జరుపుకుంటారని కొనియాడారు. తధానతారం ఆటలు మరియు క్రీడాల పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థిలకు అట్లూరి శాంతి శ్రీనివాసరెడ్డి బహుమతులను అందజేసి అభినందిచ్చారు. కార్యక్రమంలో కళాశాల ఫార్మసీ ప్రిన్సిపాల్ డాక్టర్ భార్గవ భూషణరావు, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మల్లిఖార్జునరావు,డిప్లొమా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కృష్ణారెడ్డి, వివిధ విభాగధిపతులు, అధ్యాపకులు, అధ్యాపాకేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యతలు చేపట్టిన మాచర్ల కమిషనర్



**మాచర్ల ప్రతినిధి మేజర్ న్యూస్ :** మాచర్ల పట్టణ మున్సిపల్ కమిషనర్‌గా డి.వేణుబాబు బాధ్యతలు చేపట్టారు. అనంతరం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మీడియాతో మాట్లాడుతూ పట్టణంలోని పారిశుధ్య సమస్యలు వీలైనంత త్వరగా పరిష్కరిస్తామన్నారు. మాచర్ల పట్టణ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ పోలూరి నరసింహారావు, సిబ్బంది పాల్గొన్నారు.

## మహేశ్వరీ అలంకరణలో అమ్మవారు



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** స్థానిక పాలపాడు రోడ్డులో వెంచేసియున్నా శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి దేవస్థానంలో వెంచేసియున్నా శాంతిదుర్గ పరమేశ్వరి సమేత సాంబ సదాశివా దేవత ఆలయంలో మూడవ రోజైన శనివారం దసరా శరన్నవ రాత్రుల మహెూత్సవ వేడుకలు వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా శాంతిదుర్గ పరమేశ్వరి అమ్మవారు మహేశ్వరీ అలంకరలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ అర్చకులు హరి స్వామి మహేశ్వరీ అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో హాజరైన భక్తులు అమ్మవారిని దర్శించుకొని పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాన్ని స్వీకరించారు.

### దామచర్ల సత్య, లంకా దినకర్‌కు ఎమ్మెల్యే ప్రత్తిపాటి అభినందనలు





**చిలకలూరిపేట,మేజర్ న్యూస్ :** మంగళగిరిలోని రాయల్ కన్వెన్షన్ సెంటర్‌లో శనివారం మారిటైమ్ బోర్డు చైర్మన్ గా దామచర్ల సత్యనారాయణ(సత్య) పదవీ ప్రమాణస్వీకారం సందర్భంగా ఆయనను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు ఎమ్మెల్యే ప్రత్తిపాటి. అలానే 20సూత్రాల అమలు కమిటీ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన లంకా దినకర్ ను కలిసి అభినందనలు తెలిపారు. తాడేపల్లిలోని పాతూరి అతిథిగృహంలో ఆయన్ను సత్కరించారు. అనంతరం మీడియాలో మా ట్లాడిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి కూటమి వంద రోజుల పాలనపై మాజీ సీఎం జగన్ చేసిన వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నిద్రలేచినప్పుడల్లా నోటికొచ్చింది మాట్లాడడం, ఆ చెత్తంతా సొంత సాక్షి పత్రికలో అచ్చోసుకోవడం తప్ప ఈ మూడున్నర నెలల్లో జగన్ చేసిందేంటని ప్రశ్నించారు ప్రత్తిపాటి.

# ఆలయాల్లో వెల్లివిరుస్తున్న నవరాత్రి శోభ



**రెంటచింతల మేజర్ న్యూస్ :** దసరా మహోత్సవాన్ని పురస్కరించుకుని జరుగుతున్న శరన్నవరాత్రుల సందడితో మండలంలోని పలు ఆలయాలు నవరాత్రి శోభతో కళకళలాడుతున్నాయి. శక్తి ఆరాధనకు ప్రాధాన్యతగా జగన్మాత నవ అవతారాలను అత్యంత భక్తి శ్రద్ధలతో పూజించే పర్వదినాలైన శరన్నవరాత్రుల్లో ఆయా ఆలయాలు, ప్రత్యేక మండపాలలో కొలువైన దుర్గాదేవి విగ్రహాలకు భక్తులు దేవి స్తోత్రపారాయణాలు, దేవి ఆరాధనలు ,కుంకుమ పూజలు,విశేషార్చనలు నిర్వహిస్తుండంతో ఆధ్యాత్మిక సందడి నెలకొంది. నవదుర్గ అలంకరణలతో అమ్మవారు దర్శనమిస్తుండడంతో భక్తజనం పరవశం చెందుతోంది. నవరాత్రుల్లో భాగంగా కన్యకా పరమేశ్వరి ఆలయంలో మహిళలు సాయంత్రం బతుకమ్మలతో ఆట పాటల సందడి, ఆధ్యాత్మిక పోటీల నిర్వహణతో ఆధ్యాత్మిక సంబరం జరుగుతోంది. నవరాత్రుల్లో మూడో రోజు ఆయా ఆలయాల్లోని మూల విగ్రహాలను, ఉత్సవ విగ్రహా లను ప్రత్యేకంగా అలంకరించారు. పలు ఆలయాల్లో ఉత్సవ శోభ మిన్నంటింది. సాయంత్రం వేళల్లో అమ్మవారి అలంకరణ విశేషంగా ఆకట్టుకున్నాయి. జంక్షన్లోని దుర్గ గుడిలో అమ్మవారు అన్నపూర్ణాదేవిగా దర్శనమిచ్చారు. ఆమెను కొలిస్తే ఆకలి బాధలు ఉండవని భక్తుల విశ్వాసం. అమ్మ కారుణ్యాన్ని, ఆకలి విలువను, ఆహార ప్రాధాన్యత వంటి మూడింటి గొప్పతనాన్ని తెలుసుకున్న వారికి ఎప్పుడూ అన్నానికి లోటుండదని ఆ జగన్మాత తత్వం వెల్లడిస్తోంది. అంతేగాక ఇంటిల్లిపాది ఆకలి తీరుస్తూ, ఇంటికి వచ్చే అతిథులకు వండి వడ్డించి ఓర్పుతో, నేర్పుతో జీవితాన్ని నెట్టుకొచ్చే స్త్రీమూర్తులందరూ అన్నపూర్ణాదేవి ప్రతిరూపాలేనని, ఆ పరమేశ్వరి అంశ కలిగిన వారేనని బోధిస్తోంది. సాయంత్రం వేళ అమ్మవారిని భక్తులు పల్లకిలో ఊరేగించారు. కాగా కన్యకా పరమేశ్వరి ఆలయంలో అమ్మవారు గాయత్రీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. వేదాలకు అధిదేవత అయిన గాయత్రి మాత ఆరాధనతో సమస్త విద్యలు ఒంటపడతాయనేది భక్తుల నమ్మకం. సకల మంత్రాలకు మూలమైన వేదమాతగా ప్రసిద్ధి పొందిన గాయత్రి దేవి పసుపు, కనకాంబరం, నారింజ రంగు మిళిత చీర అలంకరణలతో ప్రకాశింపగా భక్తులు తన్మయం చెందారు. గాయత్రీ దేవిగా మహామంత్ర స్వరూపిణి సమస్త జనాన్ని ఆశీర్వదించింది. మహిళలు లలితా సహస్రనామ పారాయణాలు పఠిస్తూ సామూహిక కుంకుమార్చనలో పాల్గొన్నారు.

# సాతులూరులో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

### పాల్గొన్న ఎంపీ లావు, ఎమ్మెల్యే ప్రత్తిపాటి





**చిలకలూరిపేట, మేజర్ న్యూస్ :** దేవుడి మీదే కాదు దేశ సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టుపై కూడా నమ్మకం, గౌరవం లేని రీతిలో జగన్ ప్రవర్తిస్తున్న తీరు విచిత్రం ఉందని తప్పుబట్టారు ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. శనివారం సాతులూరు గ్రామంలోఎమ్మెల్యే మాట్లాడుతూతిరుమల లడ్డూ వివాదంలో సుప్రీం కోర్టు స్వతం త్ర దర్యాప్తునకు ఆదేశించి ఏర్పాటు చేస్తామన్న ప్రత్యేక సిట్‌పైనా జగన్ రెడ్డి, అతడి బ్లూ మీడి యా, సోషల్ మీడియాలో చేస్తున్న దుష్ప్రచారాలే అందుకు కారణం అన్నారు. సిట్టూ లేదు బిట్టూ లేదంటున్న జగన్ అతడి గ్యాంగ్ విపరీత ధోరణలు చూస్తే లడ్డూ వివాదంపై దర్యాప్తు కూడా తమకే అప్పగిస్తే తప్ప వాళ్లెవ రూ శాంతించేలా లేరంటూ ఎద్దేవా చేశారు. ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలతో కలసి ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు రూ.కోటి విలువైన పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. బీసీ కాలనీ, ఎస్సీ కాలనీ, శివాలయం బజార్, మెయిన్ రోడ్, ఓసీ కాలనీలో సీసీ రహదారులు, మురుగుకాల్వలు, కల్వర్టల నిర్మాణ పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవం చేశారు. అభివృద్ధి పనులకు సంబంధించిన శిలాఫలకాలను ఆవిష్కరించారు. స్థానిక సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వెంటనే సమస్యలు పరిష్కరించాలని వారిద్దరూ అధికారులకు సూచించారు. అనంతరం మీడియాతో మాట్లాడిన ఆయన తిరుమల లడ్డూకి వాడే నెయ్యిలో చేసిన అవినీతి అడ్డంగా దొరికిన దొంగలు జగన్ ము ఠా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ వివాదంలో ఇప్పటికే జగన్ అన్ని హద్దులు దాటేశారని, చివరకు భారతదేశాన్నే ప్రశ్నించే దుస్సాహసం చేశారన్నారు. రాష్ట్రం, దేశం, న్యాయవ్యవస్థ ఇలా వేటిపైనా నమ్మకం లేని వ్యక్తి అసలు ఇక్కడ ఎందుకు ఉంటున్నారో అర్థం కావడం లేదన్నా రు. తిరుమలకు వెళ్తానని చెప్పి డిక్లరేషన్‌పై సంతకం చేయాలని ఆగిపోయిన వ్యక్తి ఇంకా ఏ మొహం పెట్టుకుని తిరుమల వివాదంలో తనను తాను సమర్థించుకునే ప్రయత్నం చేస్తున్నారని ప్రశ్నించారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు సైన్ బోర్డులు ఏర్పాటు : సీఐ సుబ్బ నాయుడు




**చిలకలూరిపేట మేజర్ న్యూస్ :** చిలకలూరిపేట మండలం రూరల్ మండలం లింగంగుంట్ల జంక్షన్ వద్ద ఇటీవల తరచుగా ప్రమాదాలు జరుగుతున్నాయి ఈ ప్రమాదాలను నివారణకు పోలీసు ఉన్నతాధికారులు,దృష్టిలో పెట్టుకొని రూరల్ సిఐ సుబ్బనాయుడు, రూరల్ ఎస్ఐ అనిల్ కుమార్ ఇరువురు ప్రత్యేక చొరవ తీసుకొని ఆ ప్రాంతాల్లో ఇటువంటి ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు తగు చర్యలు చేపట్టడం జరిగింది.మరల ఇటువంటి ప్రమాదాలు జరగకూడదని సమయస్ఫూర్తితో వ్యవహరించి నా ప్రాంతంలో అక్కడ సైన్ బోర్డులు ఏర్పాటు చేయడం అభినందనీయమని వాహనదారు, ఆ ప్రాంత ప్రజలు పోలీస్ అధికారులను అభినందించారు. ఈ సందర్భంగా చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలు సిఐ సుబ్బ నాయుడు, రూరల్ ఎస్సై అనిల్ కుమార్ ని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐ సుబ్బరాయుడు మాట్లాడుతూ చిలకలూరిపేట నుండి నరసరావుపేట వెళ్లే మార్గంలో తరచుగా యాక్సిడెంట్లు అవ్వడంతో నరసరావు పేట ఎస్పీ అదేశాలతో ఈ ప్రాంతంలో ఎటువంటి వాహనాలు ప్రమాదాలకు గురి కాకూడదని ఉద్దేశంతో ఈ యొక్క బోటులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

# గోపీనాయక్ కుటుంబానికి పరిహార చెక్కు అందజేసిన ఎమ్మెల్యే భాష్యం



**పెదకూరపాడు మేజర్ న్యూస్:** వరదల్లో మృతి చెందిన భూక్యా గోపి నాయక్ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం పరిహారంగా ఇచ్చిన ఐదు లక్షల రూపాయల చెక్కును పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ చేతుల మీదుగా నియోజకవర్గ క్యాంపు కార్యాలయంలో అందజేశారు. అచ్చంపేట మండలం తాడువాయి పంచాయతీలోని సంద్రతండాకు చెందిన భూక్యా గోపినాయక్ ఇటీవల వచ్చిన వరదల్లో అడ్డవాగు దాటుతుండగా వాగు ఉధృతిలో గల్లంతై మృతి చెందారు. ఘటన పై స్పందించిన ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ గారు మృతుని కుటుంబానికి న్యాయం చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రిని కోరారు. ఘటనకు సంబంధించిన వివరాలను ఎమ్మార్వో శ్రీనివాసరావు రాష్ట్ర ప్రభుత్వానికి అందించారు. మృతుని కుటుంబానికి న్యాయం చేస్తూ ఐదు లక్షల రూపాయలను ప్రభుత్వం పరిహారంగా అందించింది. ప్రభుత్వం పరిహారంగా ఇచ్చిన ఐదులక్షల రూపాయల చెక్కును ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ చేతుల మీదుగా మృతుని భార్య ప్రమీళాకు అందజేశారు. కార్యక్రమంలో అచ్చంపేట ఎమ్మార్వో శ్రీనివాసరావు, విఆర్వో ఆది లక్ష్మి, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు నందిగం ఆశీర్వాదం, క్లస్టర్ ఇన్చార్జి బత్తుల శ్రీనివాసరావు,మాజీ సర్పంచ్‌లు బాలు నాయక్, అనుమోల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత గుండె వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి



**చిలకలూరిపేట మేజర్ న్యూస్ :** ప్రజలందరిలో గుండె ఆరోగ్య పరిరక్షణపై అవగాహన పెరగాల్సిన అవసరం ఉంది ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. నేడు దేశంలో సైలెం ట్ కిల్లర్‌గా గుం=డెవ్యాధులు ప్రజల ప్రాణాలు తీసేస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలో ఏటా నమోదవుతున్న మరణాల్లో 32శాతం వరకు హృదయసంబంధ సమస్యలతోనే ఉండడం ప్రతి ఒక్కరు గమనించాల్సిన అవసరం అన్నారు. చిలకలూరిపేట పురుషోత్తపట్నంలో ఉచిత గుండె వైద్య శిబిరాన్ని శనివారం ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు ప్రారంభించారు. ఫ్రీ మెడికల్ కేర్, ప్రసిద్ధ మైసూర్ డాక్టర్ హారున్ రషీద్ ఆధ్వర్యంలో గుండె సంబంధిత వ్యాధుల తనిఖీ నిమిత్తం ఈ శిబిరం ఏర్పాటు చేశారు. శనివారం, ఆదివారం వరకు రెండ్రోజులు ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి కులమతాలకు అతీతంగా నిర్వహిస్తున్న ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గుండె సంబంధిత మరణాల్లో చాలవరకు ముందే మేల్కొంటే నివారించవచ్చన్నారు. అందుకు అవగాహన కల్పించి అప్రమత్తంగా ఉంచాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. గుండెవ్యాధులతో బాధ పడుతున్న వారిని ముందే గుర్తించి అవసరమైన వైద్యం అందించడం ద్వారా ముప్పు నుంచి బయటపడ వచ్చని నిపుణులు కూడా పదేపదే చెబుతున్న విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఈ నేపథ్యంలోనే శస్త్రచికిత్సలు అవసరం లేకుండా ఔషధాలతోనే గుండె సంబంధిత వ్యాధులు నివారించేందుకు పురుషోత్తపట్నంలో ఉచితశిబిరం ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

## అన్నపూర్ణాదేవికి విశేష పూజలు



**పెదకూరపాడు మేజర్ న్యూస్ :** పెదకూరపాడు మండలంలో దసరా ఉత్సవాల్లో శనివారం మూడవరోజున అన్నపూర్ణాదేవికి భక్తులు విశేషపూజలు చేశారు. మహిళలు శ్రీ లలితా సహస్ర నామ పారాయణ, ఖడ్గ మాల స్తోత్రం, అన్నపూర్ణ అష్టోత్తర నామాలతో కుంకు మార్చన చేశారు. 75త్యాళ్ళూరు శ్రీ కాశీ అన్నపూర్ణ విశ్వేశ్వర స్వామి ఆలయంలో, బాలుసు పాడు శివాల యంలో, పెదకూరపాడు, గారపాడు చిన మక్కెన, గారపాడు గ్రామాల్లో అన్నపూర్ణాదేవి పూజలు నిర్వహిం చారు. విచ్చేసిన భక్తులకు ఆశీర్వచనం, తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## నగరంలో రోడ్లను ప్యాచ్ వర్క్‌లతో మరమ్మతు చేయాలి : కమిషనర్

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

గుంటూరు నగరంలో రోడ్ల మీద ప్యాచ్ వర్క్ లను వెంటనే చేపట్టాలని, ప్యాచ్ వర్క్‌కి ముందు, తర్వాత ఫొటోలతో ఫైల్ మెయిన్టైన్ చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. శనివారం కమిషనర్ పెద్ద పలకలూరు రోడ్, జెకెసి కాలేజి రోడ్, పట్టాభిపురం, విద్యా నగర్ మెయిన్ రోడ్, కెవిపి కాలనీ రోడ్, నల్ల చెరువు రోడ్, జిటి రోడ్‌లను ఇంజినీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించి ప్యాచ్ వర్క్‌లపై తగు ఆదేశాలు జారీ చేశారు. కమిషనర్ మాట్లాడుతూ గుంటూరు నగరంలోని ఆర్ & బి, నగరపాలక సంస్థకు చెందిన ప్రతి రోడ్ లో ఏ విధమైన పాట్ హొల్ ఉండడానికి వీలులేదని, తక్షణం ఏఈల వారీగా తమ పరిధిలోని రోడ్ల మరమత్తులు చేపట్టాలని ఆదేశించారు. ప్యాచ్ వర్క్ లు నాణ్యతతో ఉండాలని లేకుంటే సంబందిత పర్యవేక్షణ కార్యదర్శులు, అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## తహశీల్దార్ కార్యాలయం ఆర్డీవో ఆకస్మిక తనిఖీ



**రెంటచింతల, మేజర్ న్యూస్ :** రెవెన్యూ పరిధిలో ఉన్న ప్రతి రికార్డును పటిష్ఠంగా భద్ర పరచాలని గురజాల ఆర్డీవో మురళీకృష్ణ స్థానిక తహశీల్దార్ కార్యాలయ రెవెన్యూ సిబ్బందికి సూచించారు. శనివారం ఆయన రెంటచింతల తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించి సిబ్బందితో సమావేశమై విధి నిర్వహణలో తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. ఈ సందర్భంగా కార్యాలయంలోని కంప్యూటర్లో భూముల వివరాలను,పలు రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి రికార్డు రూము భద్రత గురించి పలు సూచనలు చేశారు. సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించేలా సత్వర చర్యలు తీసుకోవాలన్నారు. రికార్డు రూము భద్రతపై తహసీల్దార్ కరుణకుమార్ ను అడిగి తెలుసుకున్నారు. రాత్రి సమయంలో విధులు నిర్వర్తించేవారు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. సమావేశంలో ఆర్ ఐ పల్లా రామకృష్ణ, వీఆర్వోలు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రాజ్యాంగాన్ని ఉల్లంఘించిన పవన్ కళ్యాణ్ : కరాలపాటి జానీ



**దాచేపల్లి, మేజర్ న్యూస్ :** ఆర్ఎస్ఎస్ సంగ్ పరివార్ అజెండాను భుజానమోస్తు రాజ్యాంగాన్ని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఉల్లంఘిస్తున్నాడని రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ మైనార్టీ డిపార్ట్మెంట్ మాజీ కార్యదర్శి అన్నారు. శనివారం పల్నాడు జిల్లా, గురజాల నియోజకవర్గంలోని, దాచేపల్లి నగర పంచాయతీలో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ మైనార్టీ డిపార్ట్మెంట్ మాజీ కార్యదర్శి కరాలపాటి జానీ మాట్లాడుతూ,రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాజ్యాంగానికి విఘాతం, కలిగించేలా మాట్లాడారని, రాజ్యాంగం మీద ప్రమాణం చేసి పదవీ బాధ్యతలు స్వీకరించిన పవన్, అదే రాజ్యాంగంలోని "లౌకికవాదంపై" విమర్శలు గుప్పిస్తూ,రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తున్నారని, రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ మైనార్టీ డిపార్ట్మెంట్ మాజీ కార్యదర్శి కరాలపాటి జానీ వ్యాఖ్యానించారు. మతసామరస్యాన్ని కోరుకునే వారిని, మతోన్మాదాన్ని ,వ్యతిరేకించే వారిని, సూడో సెక్యులరి టు"అంటూ లౌకికవాదాన్ని వేళన చేయటం ఆమోదయోగ్యం కాదని, సనాతన ధర్మం పేరుతో, పక్కా ఆర్ఎస్ఎస్, అజెండాను ఉపముఖ్యమంత్రి పవన్ మోస్తున్నారని, సనాతన ధర్మ పరిరక్షణ"పేరుతో లౌకికవాదానికి తూట్లు పొడుస్తున్నారని తీవ్రంగా మండిపడ్డారు. సనాతన ధర్మం పేరుతో వివాద స్పద వ్యాఖ్యలు చేయడం సముచితం కాదని, గతంలో కుల, మత, ప్రాంతీయ అసమానతలు లేని నవ సమాజమే తన ధ్యేయం అంటూ గొప్పలు చెప్పిన పవన్ కళ్యాణ్, అధికారం చేపట్టిన తర్వాత"లౌకిక భావాలను విస్మరిస్తున్నారని, సనాతన వాదం పేరుతో కేవలం ఆర్ఎస్ఎస్ అజెండాను , సంగ్ పరివార్, ఉచ్చులో పడినట్లు స్పష్టమవుతుందని, ఇది రాష్ట్రానికి మంచిది కాదని, హానికరమని, ఉపముఖ్యమంత్రి హొదాలో ఉండి"మతతత్వవాదిగా వ్యవహరించటం తగదని తీవ్రంగా ఖండించారు .జైళ్లలో కుల, వివక్షణ రాజ్యాంగ విరుద్ధమంటూ,"సుప్రీం కోర్ట్"ఒకపక్క వ్యాఖ్యానిస్తుంటే, కులాలను, మతాలను , సనాతన ధర్మం పేరుతో రెచ్చగొట్టడం మంచిది కాదని తెలిపారు.

## కాశీ అన్నపూర్ణ దేవి అలంకరణలో దర్శనమిచ్చిన శ్రీ జ్ఞానసరస్వతి





**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** నరసరావుపేట పట్టణంలోని వినుకొండ వైపు వెళ్ళు బైపాస్ రోడ్డు ప్రక్కన వెంచేసియున్నా శ్రీ జ్ఞానసరస్వతి దేవాల యంలో ఆరవ వార్షిక దేవి శరన్నవ రాత్రుల మహోత్సవ వేడుకలు మూడవ రోజైన శనివారం కన్నుల పండువగా జరిగాయి. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు చివుకుల అన్నపూర్ణయ్య సిద్ధాంతి శ్రీ జ్ఞాన సరస్వతి దేవిని కాశీ అన్నపూర్ణ దేవిగా అలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో హాజరైన భక్తులు కాశీ అన్నపూర్ణ దేవిని దర్శించుకొని పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాన్ని స్వీకరించారు. అలాగే నరసరావుపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి కాశీ అన్నపూర్ణ దేవిని దర్శిచుకొని పూజలు నిర్వహించారు. ఈ నెల 12వ తేదీ వరకు ఆలయంలో శ్రీ దేవి శరన్నవ రాత్రుల మహోత్సవ వేడుకలు జరుగుతాయని ఆలయ చైర్మన్ చివుకుల అన్నపూర్ణయ్య తెలిపారు. కావున పరిసర ప్రాంతాలకు చెందిన భక్తులు అమ్మ వారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాన్ని స్వీకరించి కృపకు పాత్రులు కావాలని కోరారు.

## మొదటి పుస్తకం ఆవిష్కరణ



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఎంఈడి ప్రాస్పరిటీ అసోసియేషన్ (A.P.M.P.A) సభ్యులుచే రాయబడి ఆవిష్కృతం కాబోతున్న మొట్ట మొదటి పుస్తకం "వర్ధమాన భారతదేశంలో టీచర్ ఎడ్యుకేటర్స్ పాత్ర (ఉపాధ్యాయ విద్యా వేత్తల పాత్ర) (ది రోల్ టీచర్ ఎడ్యుకేటర్స్ ఇన్ ఎమర్జింగ్ ఇండియా) ఆంధ్ర ప్రదేశ్ హయ్యర్ ఎడ్యుకేషన్ రెగ్యులేటరీ అండ్ మోనిటరింగ్ కమిషన్ మెంబర్ సెక్రటరీ, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ప్రొఫెసర్ డి.సూర్యచంద్రరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ సూర్య చంద్రరావు మాట్లాడుతూ రాష్ట్రంలో కొన్ని టీచర్ ఎడ్యుకేషన్ కాలేజీలు ఖచ్చితంగా విధి విధానాలను పాటిస్తూ పని చేస్తున్నాయని కొనియాడారు. ప్రస్థుతం వున్న విద్యా పరిణామాలలో ఈ పుస్తకం టీచర్ ఎడ్యుకేటర్స్‌కు అలానే విద్యార్థులు, నేటి సమాజంలో ఆర్థికంగా సామాజిక కోణాలలో ఏవిధంగా మసలుకోవాలి అనే విషయాలను ఈ పుస్తకంలో కూలంకుషంగా వివరించటం జరిగిందన్నారు. అదేవిధంగా ప్రస్తుత విద్యా వ్యవస్థలో టీచర్ ఎడుకేటర్స్ పాత్ర చాలా ప్రధానమైనదని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ఫౌండర్ మరియు ప్రెసిడెంట్ లయన్ డాక్టర్ రమేష్ బావిశెట్టి, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఎడ్యుకేషన్ గెస్ట్ ఫ్యాకల్టీ డాక్టర్ వసంతరావు, ఆర్వీఆర్ కాలేజీ ఫ్యాకల్టీ, స్కాలర్ గద్దె అనంతలక్ష్మి(కనుమూరి రాజ్య లక్ష్మి), ఫ్యాకల్టీ నిర్మల కుమారి మరియు ఇమ్మోర్టల్ పబ్లికేషన్ డైరెక్టర్ క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అక్షరాభ్యాస వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** పట్టణంలోని వినుకొండ రోడ్డుబైపాస్ రోడ్డు ప్రక్కన వెంచేసియున్నా శ్రీ జ్ఞాన సరస్వతి దేవి ఆలయంలో శనివారం మాజీ శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి వ్యక్తిగత డ్రైవర్ చంద్రశేఖర్ రెడ్డి కుమారుని అక్షరాభ్యాస వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమానికి హాజరైనా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి చిన్నారిని ఆశీర్వదించారు.

## ఎమ్మెల్యే ప్రత్తిపాటిని కలిసిన బార్ అసోసియేషన్ అధ్యక్షుడు



**చిలకలూరిపేట, మేజర్ న్యూస్ :** నూతన చిలకలూరిపేట బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా, చిలకలూరిపేట నియోజకవర్గ శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావుని శనివారం మర్యాదపూర్వకంగా కలిసిన అద్వకేట్ సాపా ఆదినారాయణ పుష్పగుచ్చం అందజేశారు. అనంతరం ఆదినారాయణని దుశ్శాలువతో ప్రత్తిపాటి సత్కరించారు. ఈ కార్యక్రమంలో మిత్రులు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ ప్రతిష్టలో పాల్గొన్న ఎమ్మెల్యే జూలకంటి



**కారంపూడి, మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా కారంపూడి పట్టణంలోని శనివారం నరసరావుపేట రోడ్‌లోని శుద్ధ గుంతల కాలనీలో శ్రీ కనకదుర్గ తల్లి ఆలయ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి మరియు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర సెక్రెటరీ పంగులూరు అంజయ్య. మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని పాడి పంటలు బాగుండాలని కనకదుర్గమ్మ తల్లి ఆశీస్సులు ప్రతి ఒక్కరికి ఉండాలని వారు అన్నారు. ఆలయ కమిటీ సభ్యులు మాచర్ల ఎమ్మెల్యేకు దుశ్యాలవాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి నాయకులు పంగులూరి పుల్లయ్య, నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త బూస రామాంజనేయులు, మండల టిడిపి పార్టీ మాజీ అధ్యక్షులు చప్పిడి రాము, జిల్లా బీసీ సెల్ నాయకులు గోరంట్ల నాగేశ్వరరావు, జిల్లా టిడిపి అధికార ప్రతిని గోళ్ళ సురేష్ యాదవ్, టిడిపి సీనియర్ నాయకులు కర్ణ అమర సైదారావు, బోల్నేడి కోటేశ్వరరావు, మండల తెలుగు యువత అధ్యక్షులు తుపాకుల చిన్న రత్తయ్య, జనసేన నాయకుడు ఉల్లి బాబు, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు శుద్ధ గుంతల కాలనీవాసులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నేడే పట్ట భద్రుల ఎమ్మెల్సీ సమావేశం : ఎమ్మెల్యే అరవిందబాబు



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** ఉమ్మడి కృష్ణ –గుంటూరు జిల్లా 2025 పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో భాగంగా ఆదివారం సాయంత్రం 4 గంటలకు పట్టణంలోని జమ్మిందార్ ఫంక్షన్ హాల్లో పట్టభద్రుల సమావేశం జరుగుతుందని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు శనివారం తెలిపారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధులుగా ఎంపీ లావు కృష్ణదేవరాయలు, పల్నాడు జిల్లాతెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్, కృష్ణ–గుంటూరు ఉమ్మడి జిల్లాల కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్, నరసరావుపేట జనసేన పార్టీ ఇంచార్జి సయ్యద్ జిలాని పాల్గొంటారని చెప్పారు. కావున నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి నేతలు, కార్యకర్తలు, మహిళలు, కార్యకర్తలు మరియు పట్టభద్రులు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## నిశ్చితార్థ వేడుకల్లో పాల్గొన్న డాక్టర్ గోపిరెడ్డి



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** నరసరావుపేట మండల ఎంపీపీ మూరబోయిన శ్రీనివాస రావు కుమార్తె వివాహ నిశ్చితార్థ వేడుకల కార్యక్రమం శనివారం మండలంలోని పెట్లూరివారిపాలెం గ్రామంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైనా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి కాబోయే వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట రేఖ ఈ యాన్ టీ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి , నరసరావుపేట మండలంలోని వైఎస్ఆర్సీపి నాయకులు, జడ్పిటిసిలు అన్ని గ్రామాల సర్పంచులు,ఎంపీటీసీలు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్లు, మాజీ కార్పొరేషన్ చైర్మన్ మరియు డైరెక్టర్లు, మరియు వైఎస్ఆర్సీపి ప్రముఖులందరూ ఈ నిశ్చితార్థ వేడుకల్లో పాల్గొన్నారు.

## వ్యర్థాల నిర్వహణ పటిష్టవంతంగా ఉండాలి

**కాలుష్యం నియంత్రణ మండలి చైర్మన్ ఆదేశం**



**గుంటూరు, మేజర్ న్యూస్ :** వ్యర్థాల నిర్వహణ పటిష్టంగా, ప్రణాళికాబద్ధంగా చేపట్టినప్పుడే పర్యావరణ పరిరక్షణ, రోజువారి ఉత్పత్తి అవుతున్న వ్యర్థాల సమస్యకు పరిష్కారం లభిస్తుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి చైర్మన్ పి. కృష్ణయ్య తెలిపారు. శనివారం నాయుడుపేటలోని జిందాల్ అర్బన్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్ని గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు, జిల్లా జాయింట్ కలెక్టర్ భార్గవ తేజ, వివిధ మునిసిపాలిటీల కమిషనర్లు, ప్రజారోగ్య అధికారులతో కలిసి చైర్మన్ పరిశీలించారు. ఈ సందర్భంగా తొలుత జిందాల్ ఏపి ప్రాజెక్ట్ ప్రెసిడెంట్ ఎం.వి.చారి ప్లాంట్ సామర్థ్యం, పనితీరు, అవసరమైన వ్యర్థాలు, ఏ మున్సిపాల్టీల నుండి ఎంత చెత్త వస్తుంది, ఎంత విద్యుత్ ఉత్పత్తి అవుతుంది తదితర వివరాలు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా కాలుష్య నియంత్రణ మండలి చైర్మన్ పి.కృష్ణయ్య మాట్లాడుతూ ప్రస్తుతం ప్రతి నగరపాలక సంస్థ, మున్సిపాలిటీల్లో వ్యర్థాల నిర్వహణ పెద్ద సమస్యగా ఉందని, ఉత్పత్తి అవుతున్న వ్యర్థాలను ఒక చోట డంప్ చేయడం ద్వారా స్థలాభావ సమస్య ఎదురవుతుందన్నారు. వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్ల ద్వారా వ్యర్థాల నిర్వహణ తేలిక అవడంతో పాటు విద్యుత్ వంటి అదనపు వనరులు కూడా సాధ్యమవుతున్నాయన్నారు. అనంతరం ప్రాజెక్ట్ పరిసరాల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి చైర్మన్ పి. కృష్ణయ్య, ఇతర అధికారులు మొక్కలు నాటారు. కార్యక్రమంలో జీఎంసి ఈఈ కొండారెడ్డి, ఏపిపిసిబి జాయింట్ చీఫ్ ఇంజినీర్ రాజశేఖర్, జాయింట్ చీఫ్ మునిస్వామి నాయుడు, గుంటూరు ఈఈ నజీనా బేగం, జిందాల్ ప్లాంట్ రామకృష్ణ, వివిధ మునిసిపాలిటీల కమిషనర్లు, ప్రజారోగ్య అధికారులు పాల్గొన్నారు.

# రక్త పరీక్షలు బయటకు రాస్తే చర్యలు తప్పవు

- చిన్నచిన్న లోపాలను సవరించుకోవాలి
- డెంగ్యూ జ్వరాల నిర్ధారణలో అప్రమత్తత అవసరం
- ఏరియా వైద్యశాలను ఆకస్మికంగా పరిశీలించిన డిసిహెచ్ఎస్ రంగారావు





**సత్తెనపల్లి రూరల్ మేజర్ న్యూస్ :** ప్రభుత్వ వైద్యశాలకు వచ్చిన రోగులకు రక్త పరీక్షలు బయటకు రాస్తే కఠిన చర్యలు తప్పవని డి సి హెచ్ ఎస్ (పల్నాడు జిల్లా ఆసుపత్రుల సమన్వయకర్త) రంగారావు అన్నారు. శనివారం ఆయన ఏరియా వైద్యశాలను ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన క్యాజువాలిటీ, పోస్ట్ ఆపరేటివ్ వార్డ్, చిల్డ్రన్, జనరల్ వార్డులు, ఓపి సేవలను ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు. ఆయా అవార్డులలో అందుతున్న సేవలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. వారి సమాధానాలు విని సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ వైద్యశాలలో 90 శాతం ఆపరేషన్లన్నీ ఆరోగ్యశ్రీ కింద జరుగుతున్నాయన్నారు. ల్యాబ్ టెస్టులు బయటికి రాస్తున్నారని ఆరోపణ ఉన్నాయని నేను స్వయంగా విచారించానని సరైన సమాచారం రాలేదన్నారు. అలా రాసిన వారిపై విచారణ చేసి చర్యలు తీసుకుంటామన్నారు. గత నెలలో 108 ప్రసవాలు జరగగా 84 సుఖప్రసవాలు, 60 శస్త్ర చికిత్సలు చేసి కాన్పులు చేయడం జరిగిందన్నారు. చిన్నారులు అందరు క్షేమమేనని, ఒక్కరు మాత్రం బరువు తక్కువతో జన్మించారన్నారు. ఆ బేబీకి మంచి వైద్యం అందుతుందని వివరించారు. చిన్న పిల్లల వార్డులో సుమారు 20 మంది వరకు జ్వరపీడితులు ఉన్నారని అన్ని వైరల్ జ్వరాలు డెంగ్యూ కాదన్నారు . డెంగ్యూ నిర్ధారించేటప్పుడు అప్రమత్తత అవసరం అన్నారు. గత నెలలో 16,000 మంది రోగులు ఏరియా వైద్యశాలలో వైద్య సేవలు పొందాలని వివరించారు. చిన్నచిన్న లోపాలను సవరించుకొని వైద్య సిబ్బంది మెరుగైన సేవలు అందించాలని సూచించారు. వంద పడకల వైద్యశాలకు తగిన రీతిలో శానిటేషన్ సిబ్బంది లేరని ఉన్నతాధికారులకు నివేదిస్తున్నామన్నారు. 25 మంది వైద్యులకు గాని 23 మంది ఉన్నారు అని తెలిపారు. ఏమైనా లోపాలు ఉంటే నా దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు. ఆయనతోపాటు వైద్యశాల పర్యవేక్షకులు సిబ్బంది.

# ఉచిత ఇసుకపై అసత్య ప్రచారంపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఆగ్రహం

**గుంటూరు, మేజర్ న్యూస్ :** ఉచిత ఇసుకపై సోషల్ మీడియా వేదికగా జరుగుతున్న అసత్య ప్రచారంపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. కఠిన చర్యలకు వెనుకాడవద్దని గనుల శాఖ ముఖ్యకార్యదర్శి ముఖేశ్ కుమార్ మీనాకు ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ ప్రతిష్ఠను దెబ్బతీసేలా జరుగుతున్న ప్రచారంపై సీఎం ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలను తప్పుదారి పట్టించేలా సాగుతున్న సామాజిక మాధ్యమ ప్రచారానికి అడ్డుకట్ట వేయాలని మీనాను ఆదేశించారు. ఉద్దేశ పూర్వకంగా ఉచిత ఇసుకపై ప్రజల్లో అనుమానాలు రేకెత్తేలా దుష్ప్రచారం చేస్తున్నారని సీఎం ధ్వజమెత్తారు. కలెక్టర్లు, ఎస్పీలకు తగిన ఆదేశాలు జారీ చేసి, ఈ తరహా వ్యవహారాల పట్ల కఠినంగా వ్యవహరించాలని తెలిపారు. ప్రభుత్వం నిజాయితీగా అమలు చేస్తున్న ఇసుక విధానంపై జిల్లా స్థాయిలో నిజానిజాలు వెలికితీసి, బాధ్యులు ఎంతటి వారైనా ఉపేక్షించవద్దని గనులశాఖ ముఖ్యకార్యదర్శికి సీఎం స్పష్టమైన ఆదేశాలిచ్చారు.



# అవార్డులు పొందిన బ్రాహ్మణ పెద్దలకు ఘన సన్మానం

**వినుకొండ, మేజర్ న్యూస్ :** నియోజకవర్గ ప్రాంత బ్రాహ్మణ పెద్దలు ప్రముఖ ఆర్టిస్ట్ బొడ్డుచర్ల ప్రసాద్ ,కేసానపల్లి సుబ్బారావు లు అంతర్జాతీయ స్థాయిలో అవార్డులు సాధించగా నియోజకవర్గ బ్రాహ్మణ పెద్దలచే ఘన సన్మానం ఏర్పాటు చేయడం జరిగింది. కార్యక్రమంలో బ్రాహ్మణ పెద్దలు గాలి శ్రీకృష్ణయ్య, విశ్వ హిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు భాగవతుల రవికుమార్ ,బ్రాహ్మణ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు మంత్రిరాజు సత్యనారాయణ ,, కార్యదర్శి గాలి శ్రీనివాసరావు, సమాజ సేవకులు భాగవతం జనార్ధనాచార్యులు, అన్నాప్రగడ వెంకటేశ్వరరావు , అప్పరాజు నాగేశ్వరరావు, పీవీ సురేష్ బాబు, దేవులపల్లి చంద్రశేఖర్ శర్మ, చింతల్చెరువు రఘు , పుల్లా పంతుల రామ్మూర్తి , స్టూడియో ప్రసాద్



పాల్గొనగా ముఖ్యఅతిథిగా శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ మేనేజర్ గాలి రమణారావు పాల్గొని సన్మానించారు.. ఇటువంటి ఎన్నో బిరుదులు సత్కారాలు బ్రాహ్మణ పెద్దలు పొందటం వినుకొండకే గర్వకారణం అని తెలియజేశారు. ఈ ప్రాంతంలో ఉన్న బ్రాహ్మణులు ఎన్నో గొప్ప గొప్ప విజయాలు సాధించడమే కాకుండా సమాజ సేవలో కూడా ముందు ఉండటం మనకు గర్వకారణం అని తెలియజేశారు. బొడ్డుచర్ల ప్రసాద్ కి గత వారంలో చిత్రకారుల్లో నంది అవార్డు రావడం వినుకొండకే గర్వకారణం అని తెలియజేశారు. అవార్డు పొందిన కేసానపల్లి సుబ్బారావు మాట్లాడుతూ ఫోటోగ్రఫీ రంగంలో ది ఇమేజ్ కాలేజీ సొసైటీ అమెరికా వారు ఇచ్చే హానర్స్ అయిన అఫీస్ అస్ప ఎల్ ఐ ఐ టి సి, ఎఫ్ ఐ సి ఎస్ హానర్స్ వచ్చాయనీ, అవే కాకుండా తెలంగాణ, ఆంధ్ర ఫోటోగ్రఫీ అకాడమీ వారు నిర్వహించిన పలు పోటీలలో గోల్డ్ మెడల్స్ తో పాటు, నగదు బహుమతులు గెల్చుకోవడం జరిగినది అని తెలియజేశారు. కార్యక్రమంలో బ్రాహ్మణ పెద్దలు పాల్గొన్నారు.

# న్యాట్ మేట్ జల్‌తో గులాబీ రంగు పురుగు నివారణ

**సత్తెనపల్లి రూరల్, మేజర్ న్యూస్ :** ప్రత్తిలో లింగా ఆకర్షణ బుట్టలు వాడటం వలన గులాబీ రంగు పురుగు ఉద్రిక్తత ను తగ్గించవచ్చని, న్యాట్ మేట్ జల్ వాడటం వల్ల పురుగును నివారించుకోవచ్చని వ్యవసాయ శాస్త్రవేత్త ఎం శివకుమారి పేర్కొన్నారు. ముప్పాళ్ళ మండలం నార్నేపాడు గ్రామంలో వ్యవసాయశాఖ, జిల్లా వనరుల కేంద్రం పల్నాడు వారి అధ్వర్యంలో రైతుల శిక్షణ కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు గా శాస్త్రవేత్తలు ఎం శివకుమారి, పి. ప్రవీణ్, వెంకట్రాములు పాల్గొన్నారు. మండల వ్యవసాయఅధికారి అరుణ అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. శాస్త్రవేత్త ఎం శివకుమారి మాట్లాడుతూ తెల్ల దోమల నివారణ కు పసుపు రంగు అట్టలు ను వాడమని పేర్కొన్నారు.



పి.ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ గ్లోబల్ వార్మింగ్ వల్ల వచ్చే నష్టాల గురించి వివరించారు. నేల లో సేంద్రియ కర్బన్ శాతాన్ని పెంచుకోవడం వల్ల గ్లోబల్ వార్మింగ్ వల్ల వచ్చే ఎఫెక్ట్ ను తగ్గించుకోవచ్చు అని తెలిపారు. రసాయన ఎరువులు బదులు బయోఫర్టిలైజర్లు వాడటం ఆరోగ్యానికి మంచిది అని రసాయన ఎరువులు కు వచ్చిన అంత దిగుబడి బయోఫర్టిలైజర్ లు వాడటం వలన కూడా వస్తుంది అని తెలియజేశారు. వెంకట్రాములు(డాట్ సెంటర్) వారు మాట్లాడుతూ వరి లో కొత్త వంగడాలు మినికిట్ ల గురించి వివరించారు. జైజలుకి ప్రత్యామ్నాయంగా కొత్త వంగడాలు వచ్చాయని వాటిని రైతులు సాగు చేయాలి అని తెలిపారు.అందులో ఒకటి బి. పి. టి 3082 రకం చిరు సంచులు జెట్టి నాగమల్లేశ్వర రావు (నార్నేపాడు) వారికి ఇవ్వడము జరిగింది. ఏజెస్పైల్లం, పొటాష్ రిలీజింగ్ బ్యాక్టీరియా వాడటం వలన 40% ఎరువుల వాడకాన్ని తగ్గించుకోవచ్చు అని తెలియజేశారు. విఏఏ, ఎం ప్రియాంక, స్థానిక రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కన్యకా పరమేశ్వరి ఆలయంలో ఘనంగా శరన్నవరాత్రులు

**వినుకొండ మేజర్ న్యూస్ :** బోసు బొమ్మ సెంటర్ లోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం నందు దేవి శరన్నవరాత్రి మహొత్స వములలో మూడవరోజు శనివారము అమ్మవారు శ్రీ చాముండేశ్వరి దేవి అలంకారంలో భక్తులకు అనుగ్రహిస్తున్నారు. ఆలయంలో ఉదయం ఏడు గంటలకు 54 జల కలశములతో మహిళలచే నగరోత్సవము తదుపరి జగద్గురు పీఠం వినుకొండ వారిచే వేద పఠనం, దంపతులచే మహన్యాస పూర్వక ఏకాదశి రుద్రాభిషేకములు, మహిళలచే లక్ష కుంకుమార్చనలు, దంపతులచే కుంకుమ పూజలు, సాయంత్రం దంపతులచే మహాగణపతి నవగ్రహ మహా సుదర్శన శ్రీ రుద్ర సహిత మహా చండీ హొమములు, రాత్రి 8 గంటలకు వివిధ సాంస్కృతిక కార్యక్రమములు భరతనాట్యము కోలాటం లెజిమ్స్ మిమిక్రీ షో బుర్రకథ సహస్ర దీపాలంకరణ పల్లకి





సేవ ఉయ్యాల సేవ వంటి కార్యక్రమములు రోజుకు ఒకటి చొప్పున జరుగును చివరి రోజు సెమీ పూజ పారువేట ఆర్యవైశ్య సంఘ సభ్యులచే నిర్వహించ బడును కావున భక్తులందరూ ఈ నవరాత్రులు ప్రతిరోజు అమ్మవారిని దర్శించి పైన తెలిపిన కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసాదములు స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులు కావలసినదిగా కోరుచున్నాము పట్టణ ఆర్యవైశ్య సంఘం వినుకొండ పాలక కమిటీ సభ్యులు మిత్తింటి కృష్ణ ఆంజనేయులు, నేరెళ్ల వెంకట పాపారావు, పెనుగొండ రమేష్, పెండేల శ్రీనివాసరావు, కన్నెగండ్ల అనంత కోటేశ్వరరావు, కోట వెంకట ప్రకాష్ బాబు.

## వైసీపీ నాయకుల మృతికి మాజీ ఎమ్మెల్యే నివాళి





**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** నరసరావుపేట నియోజకవర్గంలోమృతి చెందిన ఇరువురి భౌతిక కాయాలను శనివారం మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి సందర్శించి నివాళ్లి అర్పించారు. మండలంలోని లింగంగుంట్ల గ్రామంలో మృతి చెందిన వైఎస్ఆర్సిపి నాయకులు గొర్రె వీరారెడ్డి భౌతిక కాయాన్ని సందర్శించిన మాజీ ఎమ్మెల్యేడాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పూలదండ వేసి నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అలాగే పట్టణంలోని ఏడవ వార్డు నందు మృతి చెందిన వైఎస్ఆర్సిపి నాయకులు బెన్నీ మృతదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళ్లి అర్పించారు. బెన్ని సోదరుడు ఎడ్వర్డ్ మనోహం (పింటు) మరియు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రఘాడ సానుభూతిని వ్యక్తపార్చారు. ఆయన వెంట వైఎస్ఆర్సిపి నాయకులు పొన్నపాటి ఈశ్వరరెడ్డి, జాగార్లమూడి వసంతరావు, గేరా రాజు, గౌస్ పీర్, సయ్యద్ ఖాదర్బాషా, 7వ వార్డు వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

## ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్‌ను అభినందించిన ఎమ్మెల్యే యరపతినేని



**పిడుగురాళ్ల, మేజర్ న్యూస్ :** ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్‌గా విజయవాడలోని ఆర్టీసీ భవన్‌లో పదవీ బాధ్యతలు స్వీకరించిన కొనకళ్ళ నారాయణని గురజాల శాసన సభ్యులు యరపతినేని శ్రీనివాసరావు, కంచేటి శివ శనివారం కలిసి అభినందించారు.

## మారిటైం బోర్డు చైర్మన్‌ను అభినందించిన ఎమ్మెల్యే యరపతినేని



**పిడుగురాళ్ల, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ మారిటైం బోర్డు చైర్మన్‌గా మంగళగిరిలో శనివారం పదవీ బాధ్యతలు స్వీకరించిన దామచర్ల సత్యనారాయణ (సత్య)ని గురజాల శాసన సభ్యులు యరపతినేని శ్రీనివాసరావు, కంచేటి శివ అభినందించారు.

# సిపిఎం మండల కార్యదర్శిగా మస్తాన్‌వలి



**మాచవరం, మేజర్ న్యూస్ :** మాచవరం సిపిఎం మండల శాఖ మహాసభ స్థానిక షాదీ ఖానా లో గోపిశెట్టి సత్యనారాయణ అధ్యక్షతన జరిగింది. ముందుగా ఇటీవల అనారోగ్యంతో మరణించిన సిపిఎం ఆల్ ఇండియా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి కి, సిపిఎం వేమవరం నాయకులు షేక్ లాలా అహ్మద్ కి, షేక్ జానీ భాషకి శాఖ మహాసభ సంతాపం తెలిపింది. అనంతరం శాఖ కార్యదర్శి, గత కార్యక్రమాల శాఖ కార్యక్రమాల నివేదికను వివరించారు. రాజకీయ రిపోర్టును సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు డి శివ కుమారి ఇచ్చారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏపూరి గోపాలరావు సభ్యుల పని విధానం, పార్టీ నిర్మాణ, భవిష్యత్ కర్తవ్యాలు వివరించడం జరిగింది. అనంతరం అదనపు విద్యుత్ ఛార్జీలు పెంపుదల ప్రతిపాదనను విరమించాలి, రైతులకు అన్నదాత సుఖీభవ కింద 20 వేల రూపాయలు వెంటనే ఇవ్వాలని, ఉచితంగా ఇసుక విధానాన్ని వెంటనే అమలు చేయాలని, పేద నివసిస్తున్న కాలనీలకి ఇండ్ల పట్టాలు ఇవ్వాలని తదితర తీర్మాలను మహాసభ ఏకీగ్రీవంగా ఆమోదించింది. అనంతరం శాఖ నూతన కార్యదర్శిగా షేక్ మస్తాన్ వల్లి ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశానికి పిడుగురాళ్ల శాఖ కార్యదర్శి తెలగపల్లి శ్రీనివాసరావు మరియు పార్టీ సభ్యులు ఎలిసెట్టి బ్రహ్మనాయుడు, గోపిశెట్టి సత్యనారాయణ, షేక్ మస్తాన్ వలి తదితరులు హాజరయ్యారు.

## బీసీ నేత గోవిందుకు పితృవియోగం



**సత్తెనపల్లి, మేజర్ న్యూస్ :** సత్తెనపల్లి మండల పరిధిలోని పాకాలపాడు గ్రామానికి చెందిన బీసీ నాయకులు గుంటూరు గోవిందు తండ్రి గుంటూరు సాంబశివరావు మృతి చెందారు. స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న వైయస్సార్సీపి రాష్ట్ర కార్యదర్శి, గుంటూరు ఏఎంసి పూర్వ చైర్మన్ నిమ్మకాయల రాజనారాయణ గోవింద్‌ను శనివారం పరామర్శించారు. ముందుగా సాంబశివరావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. గోవింద్‌ను ఓదార్చి అండగా ఉంటామని భరోసా కల్పించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, తదితరులున్నారు.

## మాజీ సర్పంచ్ పాపిరెడ్డికి నివాళులర్పించిన చిట్టా



**సత్తెనపల్లి రూరల్, మేజర్ న్యూస్ :** మండలం గర్నెపూడి మాజీ సర్పంచ్ బోగోలు పాపిరెడ్డి మృతి చెందటంతో శనివారం ఆయన భౌతికగాయానికి ఉమ్మడి గుంటూరు జిల్లా గ్రంథాలయల సంస్థ మాజీ చైర్మన్, వైకాపా నాయకులు చిట్టా విజయభాస్కర్ రెడ్డి నివాళులర్పించారు. ఆదైర్య పడొద్దు ధైర్యంగా ఉండాలని ఈ సందర్భంగా చిట్టా కుటుంబ సభ్యులు ఓదార్చారు. అందర్నీ కలుపుకుంటూ గ్రామ అభివృద్ధిలో పాపిరెడ్డి తన వంతుగా కృషి చేశారని కొనియాడారు. ఆయన లేని లోటు కుటుంబానికి గ్రామానికి తీరని లోటని చిట్టా ఆవేదన వ్యక్తం చేశారు.

## నేడు శరీర-నేత్ర దానంపై పల్నాడు విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** నరసరావుపేట పట్టణం కోటప్పకొండ రోడ్డులోని పల్నాడు విజ్ఞాన కేంద్రం వర్కింగ్ కమిటీ ఆధ్వర్యంలో నేడు (అనగా ఆదివారం) విజ్ఞాన కేంద్రం ప్రాంగణంలో శరీర, నేత్ర దానం అంశంపై అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు విజ్ఞాన కేంద్రం కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ మస్తాన్ వలి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సదస్సులో ముఖ్య అతిథిగా అమ్మ నేత్ర, అవయవ, శరీర దాన ప్రోత్సాహకుల సంఘం పల్నాడు, గుంటూరు జిల్లాల కోఆర్డినేటర్ ఎస్ చలపతిరావు పాల్గొని ప్రసంగిస్తారన్నారు. పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో సదస్సులో పాల్గొనాలని, శరీర దానం, నేత్ర దానం దిశగా ఆలోచన చేయాలన్నారు. ఈ అంశంపై కార్యాచరణ ప్రారంభించడానికి ఒక సబ్ కమిటీని ఈ సదస్సు సందర్భంగా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. శరీర దానం, నేత్ర దానం ఏ విధంగా చేయాలి దాని ప్రయోజనాలు తదితర అంశాలపై అవగాహన కలిగించడం నెలకొన్న సందేహాలను నివృత్తి చేయడంతో పాటు అందుకు అవసరమైన దరఖాస్తు ఫారాలు కూడా సదస్సులో అందించడం జరుగుతుందన్నారు. మరిన్ని వివరాలకు 9491369330, 9177479788, 9246493157లో సంప్రదించాలన్నారు.

## నేడు రావిళ్ల వర్ధంతి

**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ప్రముఖ న్యాయవాది రావిళ్ల లక్ష్మీనారాయణ ద్వితీయ వర్ధంతి సందర్భంగా ఆదివారం నరసరావుపేట పట్టణంలోని రామిరెడ్డిపేట పాత సమితి ఆఫీస్ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు 24 వ వార్డు టిడిపి ఇంచార్జ్ రావిళ్ల పెద నాగేశ్వరరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అన్నదాన కార్యక్రమంతో పాటు పట్టణంలోని ఎంవి రెడ్డి నేత్ర వైద్య శాల ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నామన్నారు. పేద ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వార్డు టిడిపి నాయకులు కార్యకర్తలు రావిళ్ల లక్ష్మీనారాయణ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు పట్టణ టిడిపి ముఖ్య నాయకులు పాల్గొంటారన్నారు.

# అవార్డులు పొందిన బ్రాహ్మణ పెద్దలకు ఘన సన్మానం



వినుకొండ, మేజర్ న్యూస్ : నియోజకవర్గ ప్రాంత బ్రాహ్మణ పెద్దలు ప్రముఖ ఆర్టిస్ట్ బొడ్డుచర్ల ప్రసాద్ ,కేసానపల్లి సుబ్బారావు లు అంతర్జాతీయ స్థాయిలో అవార్డులు సాధించగా నియోజకవర్గ బ్రాహ్మణ పెద్దలచే ఘన సన్మానం ఏర్పాటు చేయడం జరిగింది. కార్యక్రమంలో బ్రాహ్మణ పెద్దలు గాలి శ్రీకృష్ణయ్య, విశ్వ హిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు భాగవతుల రవికుమార్, బ్రాహ్మణ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు మంత్రిరాజు సత్యనారాయణ, కార్యదర్శి గాలి శ్రీనివాసరావు, సమాజ సేవకులు భాగవతం జనార్ధనాచార్యులు, అన్నాప్రగడ వెంకటేశ్వరరావు, అప్పరాజు నాగేశ్వరరావు, పీవీ సురేష్ బాబు, దేవులపల్లి చంద్రశేఖర్ శర్మ, చింతల్చెరువు రఘు, పుల్లా పంతుల రామ్మూర్తి, స్టూడియో ప్రసాద్ పాల్గొనగా ముఖ్యఅతిథిగా శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ మేనేజర్ గాలి రమణారావు పాల్గొని సన్మానించారు.. ఇటువంటి ఎన్నో బిరుదులు సత్కారాలు బ్రాహ్మణ పెద్దలు పొందటం వినుకొండకే గర్వకారణం అని తెలియజేశారు. ఈ ప్రాంతంలో ఉన్న బ్రాహ్మణులు ఎన్నో గొప్ప గొప్ప విజయాలు సాధించడమే కాకుండా సమాజ సేవలో కూడా ముందు ఉండటం మనకు గర్వకారణం అని తెలియ జేశారు. బొడ్డుచర్ల ప్రసాద్‌కి గత వారంలో చిత్ర కారుల్లో నంది అవార్డు రావడం వినుకొండకే గర్వకారణం అని తెలియజేశారు. అవార్డు పొందిన కేసానపల్లి సుబ్బారావు మాట్లాడుతూ ఫోటోగ్రఫీ రంగంలో ది ఇమేజ్ కాలేజీ సొసైటీ అమెరికా వారు ఇచ్చే హానర్స్ అయిన ఆసీస్ ఆస్ప ఎల్ఐఐటిసి, ఎఫ్ఐసిఎస్ హనర్స్ వచ్చాయనీ, అవే కాకుండా తెలంగాణ, ఆంధ్ర ఫోటోగ్రఫీ అకాడమీ వారు నిర్వహించిన పలు పోటీలలో గోల్డ్ మెడల్స్ తో పాటు, నగదు బహుమతులు గేల్చకోవడం జరిగినది అని తెలియజేశారు. కార్యక్రమంలో బ్రాహ్మణ పెద్దలు పాల్గొన్నారు.

## భారసాల వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే శ్రీనివాసరెడ్డి



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** పట్టణంలోని వరవకట్టకు చెందిన షేక్ నాగూర్ వలి (చిన్న బుజ్జి) కుమారుని బారసాల వేడుకల కార్యక్రమం శనివారం స్థానిక ప్రకాష్ నగరలోని షాదీకానాలో జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైనా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి చిన్నారిని ఆశీర్వదించారు. ఆయన వెంట నిడమానూరు సురేంద్ర, జడ్పిటిసి చిట్టిబాబు, పాలపర్తి వెంకటేశ్వరరావు, సయ్యద్ సిలార్ భాష, సయ్యద్ ఖాజా, అచ్చి శివ కోటి, నిమ్మిశెట్టి తిప్పరయ్య, సయ్యద్ ఖాదర్ బాషా, మాజీ కౌన్సిలర్ షేక్ రెహమాన్, అత్తులూరి శ్రీకృష్ణ, మరియు నరసరావుపేట పట్టణంలోని వార్డు ఇన్చార్జీలు, వైఎస్ఆర్సిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు గుంటూరులో మెగా జాబ్ మేళా

- నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే గళ్ళ మాధవి.పిలుపు
- మెగా జాబ్ మేళాకు ప్రముఖ కంపెనీల ప్రతినిధులు రాక



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** గుంటూరు పశ్చిమ నియోజకవర్గం లక్ష్మీపురం లోని శ్రీ పాటిబండ్ల సీతారామయ్య హై స్కూల్ ప్రాంగణంలో నేటి (ఆదివారం) ఉదయం 9.00 గం. ల నుండి నిర్వహించనున్న మెగా జాబ్ మేళాను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళ మాధవి పిలుపునిచ్చారు. శనివారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే గళ్ళ మాధవి మాట్లాడుతూ ఈ జాబ్ మేళాకు సుమారు 30 కంపెనీలు హెచ్ఆర్ ప్రతినిధులు ఈ యొక్క జాబ్ మేళాకు హాజరైన వారిలో తమ తమ సంస్థలకు అనువైన అభ్యర్థులను ఎంపిక చేసుకుంటారన్నారు. నిరుద్యోగ యువత ఈ సదా అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ కాళ్ల పై తాము నిలబడి జీవించాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ మెగా జాబ్ మేళాలో పాల్గొనబోయే వారు పదవ తరగతి పాస్ లేదా ఫెయిల్ నుండి పీజీ వరకు చదివినవారు అర్హులున్నారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గంను నిరుద్యోగ రహిత నియోజకవర్గంగా చేయటమే లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. నిరుద్యోగ యువత మధ్య దళారులను ఆశ్రయించి మోసపోవద్దని ఎటువంటి రుసుములు ఈ జాబ్ మేళాలో చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. నేరుగా క్యూ ఆర్ కోడ్ లో తమ పేర్లు నమోదు చేసుకుని విద్యార్హత ధ్రువపత్రాలతో జాబ్ మేళాకు హాజరై అర్హతలకు తగ్గట్టుగా మంచి ఉద్యోగ అవకా శాలను చేజిక్కించుకోవాలన్నారు.

## అపోహలు తొలగించడం ద్వారా క్షయ, కుష్టుకు మెరుగైన చికిత్స

### జిల్లా వైద్యాధికారులకు శిక్షణ



**గుంటూరు (మెడికల్) :** ప్రజలలో క్షయ మరియు కుష్టువ్యాధి మీద ఉన్న అపోహాలను తొలగించి సకాలంలో వ్యాధి లక్షణాలను గుర్తించడం ద్వారా మెరుగైన చికిత్స అందించడానికి వీలుపడుతుందని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.విజయలక్ష్మి తెలిపినారు. క్షయ, కుష్టువ్యాధి నియంత్రణ, నివారణ పై ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల మెడికల్ ఆఫీసర్లకు శనివారం శిక్షణా తరగతులు నిర్వహించినట్లు ఆమె పేర్కొన్నారు. ఇక మీదట జిల్లాలో క్షయ, కుష్టువ్యాధి నివారణ అంశము మీద దృష్టి పెట్టనునట్లు తెలిపారు. జాతీయ క్షయ, కుష్టు వ్యాధి నియంత్రణ/నివారణ కార్యక్రమం గురించి ఉన్న యాప్స్ అప్డేషన్స్, వాటిని ఉపయోగించే విధానాలపై వైద్యాధికారులకు వివరించినట్లు జిల్లా కుష్టు, ఎయిడ్స్, క్షయ నివారణ అధికారి డాక్టర్ దాసరి శ్రీనివాసులు తెలిపారు. తాము పొందిన శిక్షణను క్షేత్రస్థాయిలో వైద్య సిబ్బంది, పర్యవేక్షక సిబ్బందికి అందించడం ద్వారా వారిలో క్షయ మరియు కుష్టు వ్యాధి పట్ల అవగాహన వస్తుందన్నారు. ఈ శిక్షణలో 80 మంది పాల్గొన్నట్లు చెప్పారు. కార్యక్రమంలో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి/జిల్లా న్యూక్లియస్ వైద్యాధికారి డాక్టర్ లక్ష్మానాయక్ భూక్య, మాస్టర్ ట్రైనర్ (TOT) డాక్టర్ శ్రీధర్, డిప్యూటీ DM &HO డాక్టర్ అన్నపూర్ణ, NCD/RBSK నోడల్ ఆఫీసర్ డాక్టర్ అమర్తలూరి శ్రావణ బాబు, MOTCలు డాక్టర్ త్రివేణి, డాక్టర్ ప్రవీణా దీప్తి, డాక్టర్ సుజిత, డాక్టర్ రాధిక, డాక్టర్ శాంత కుమారి, జిల్లా క్షయ నియంత్రణ విభాగం సిబ్బంది డిపిసి రాజా రమేష్, పిపిఎం రాజశేఖర్,కుష్టువ్యాధి నియంత్రణ విభాగం డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్స్ బసవయ్య, ఎన్. కోటేశ్వరరావు నాయక్, సాంకేతిక సిబ్బంది పాల్గొన్నారు.

## రేపు ప్రభుత్వాసుపత్రిలో ఉచిత వినికిడి పరీక్ష

### లోపం ఉన్నవారికి పరికరాల పంపిణీ



**గుంటూరు (మెడికల్):** జాతీయ వినికిడి లోప నివా రణ, నియంత్రణ కార్యక్రమం లో భాగంగా, దీన దయాళ్ శ్రవణ్ ఫౌండేషన్ ఆధ్వర్యం లో ఈనెల 7 న అనగా సోమవారం, జి.జి.హెచ్ లోని డైక్ సెంటర్ లో ఉచిత చెవి పరీక్షలు నిర్వహించి, వినికిడి లోపం ఉన్నవారికి ఉచితంగా పరికరాలు అందించనున్నట్లు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్. కె విజయలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. వినికిడి లోపం ఉన్నవారు ఈ పరికరాలు పొందడానికి ఆధార్ జిరాక్స్, 2 పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు, రేషన్ కార్డ్ జిరాక్స్, సదరం సర్టిఫికెట్, ఈ. యన్. టి.డాక్టర్స్ ప్రిస్క్రిప్షన్ తప్పనిసరిగా తీసుకొని రావాలని ఆమె కోరారు.

# రోడ్ల మరమ్మతులు వెంటనే చేపట్టండి



**గుంటూరు (కార్పొరేషన్):** గుంటూరు నగరంలో రోడ్ల మరమ్మతులను వెంటనే చేపట్టాలని నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. పెద్ద పలకలూరు రోడ్, జెకెసి కాలేజి రోడ్, పట్టాభిపురం, విద్యా నగర్ మెయిన్ రోడ్, కెవిపి కాలనీ రోడ్, నల్లచెరువు రోడ్, జిటి రోడ్ లను ఇంజినీరింగ్ అధికారులతో కలిసి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుంటూరు నగరంలోని ఆర్ & బి, నగరపాలక సంస్థకు చెందిన ప్రతి రోడ్ లో ఏ విధమైన గుంతలు ఉండడానికి వీలులేదని, తక్షణం ఏఈల వారీగా తమ పరిధిలోని రోడ్ల మరమత్తులు చేపట్టాలని ఆదేశించారు. మరమత్తులు నాణ్యతతో ఉండాలని లేకుంటే సంబందిత పర్యవేక్షణ కార్యదర్శులు, అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గుంతలకు చేపట్టే మరమత్తులకు ముందు, తర్వాత ఫోటోలతో ఫైల్ సిద్దం చేసుకోవాలన్నారు. నూతనంగా ఏర్పాటు చేసే రోడ్లు తప్పనిసరిగా ఎండ్ టు ఎండ్ ఉండేలా ప్రతిపాదనలు సిద్దం చేయాలన్నారు. అనంతరం బ్రాడిపేట 4వ లైన్ రోడ్ ని పరిశీలించి, 2 రోజుల్లో రోడ్ నిర్మాణ పనులు ప్రారంభించాలని కాంట్రాక్టర్ కి స్పష్టం చేశారు. రోడ్ ఏర్పాటు సమయంలో ఆక్రమణలు ఎక్కడైనా ఉంటే పట్టణ ప్రణాళిక అధికారుల సమన్వయంతో తొలగించాలన్నారు. అలాగే డ్రైన్ల పై స్లాబ్ లు ఉన్న వాటిని తొలగించి, వ్యర్ధాలు తీయడానికి వీలుగా గ్రిల్స్ ఏర్పాటు చేసుకోవాలని తెలియచేయాలన్నారు. బ్రాడిపేట 14, 19 వ అడ్డరోడ్ ల్లో డ్రైన్ల పై ఆక్రమణల వలన వర్షాలు మురుగు పొంగి తమ ఇళ్ళల్లోకి వస్తుందన్న స్థానికుల ఫిర్యాదు మేరకు పరిశీలించి, డ్రైన్ల ఆక్రమణదారులకు ముందస్తుగా సమాచారం అందించి, వారు స్పదించకుంటే వాటిని తొలగించాలన్నారు. పీకలవాగుని పరిశీలించి, వాగులోకి స్థానికంగా ఉన్న మైనర్ డ్రైన్లు నేరుగా కలిసేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఏఈని ఆదేశించారు. జోసఫ్ నగర్ చంద్రభానుడి చెరువుని పరిశీలించి, పూర్తి స్థాయిలో సర్వే చేసి నివేదిక ఇవ్వాలని పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. అనంతరం నల్లచెరువు రిజర్వాయర్ ని ఆకస్మిక తనిఖీ చేసిన కమిషనర్ త్రాగునీటి దుర్వినియోగంపై కఠిన చర్యలు తీసుకుంటామని, అధికారులు సమర్ధవంతంగా పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. ఏఈలు తమ పరిధిలో త్రాగునీటి సరఫరాపై దృష్టి సారించాలని, అన్ని ప్రాంతాలకు సమానంగా సరఫరా జరగాలన్నారు. పర్యటనలో ఈఈ సుందర్రామిరెడ్డి, ఏఈలు సూరిబాబు, శ్రీకాంత్, నాగవేణి, శానిటరీ సూపర్వైజర్ సోమశేఖర్, శానిటరీ ఇన్స్పెక్టర్లు దేవిడ్, బాబు, ఏడుకొండలు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

## బహురూప అంబికకు కైమోడ్పులు



**గుంటూరు( సాంస్కృతికం) మేజర్ న్యూస్:** శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాల సందర్భంగా 3వ రోజు శని వారం నగరంలోని పలు ఆలయాలలో అమ్మవారికి వివిధ రూపాలలో అలంకరణ నిర్వహించారు విద్యుత్ దీప కాంతుల నడుమ అమ్మవారి అలంకరణ దేదీప్యంగా భక్తులకు దర్శనమిచ్చింది. స్థానిక సంపత్ నగర్ శ్రీ శారదా పరమేశ్వరి ఆలయంలో దసరా మహోత్సవాల సందర్భంగా అమ్మవారికి విశేష అభిషేకాలు అర్చనలు వృషభ వాహన రూపంలో అలంకరణ జరిగాయి. గణపతి పూజ, కుమారి పూజ, సువాసి పూజ, సుహాసినిచే సామూహిక లలితా సహస్రనామ కుంకుమార్చన జరిగాయి. నల్లాన్ చక్రవర్తుల సాహిత్య అష్టావధానం జరిగింది. కార్యక్రమాలను ఆలయ గౌరవ ప్రతినిధి పోలిశెట్టి శ్రీహరి ప్రసాదరావు శ్యాంసుందర్లు పర్యవేక్షించారు. స్థానిక బృందావన్ గార్డెన్ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో అమ్మవారికి విశేషఅభిషేకాలు, అర్చనలు అమ్మవారికి శ్రీ కామాక్షి దేవిగా అలంకరణ చేశారు ఎం వై శేషు రాణి భువనేశ్వరి బృందం ఆధ్వర్యంలో భక్తి సంగీత విభావరి నిర్వహించారు. కార్యక్రమాలను ఆలయ కమిటీ అధ్యక్షులు సిహెచ్ మస్తానయ్య, కమిటీ సభ్యులు పర్యవేక్షించారు. స్థానిక విద్యానగర్ శ్రీ సాయినాధుని సన్నిధానంలో దసరా మహోత్సవాల సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు అనంతరం అమ్మవారిని అన్నపూర్ణ దేవి గా అలంకరణ చేశారు కార్యక్రమాలను ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షుడు య ర్లపాటి అశోక్ కుమార్ పర్యవేక్షించారు. స్థానిక మారుతీ నగర్ మారుతీ దేవాలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, గోపూజ,సువాసిని పూజ అమ్మవారిని బాలా శ్రీ గాయత్రి దేవిగా అలంకరించారు. పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు జరిగాయి. కార్యక్రమాన్ని ఆలయ కమిటీ కార్యదర్శి తంగిరాల శ్రీనివాస్ పర్యవేక్షించారు. స్థానిక అరండల్ పేట అష్టలక్ష్మి ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు పూజలు అనంతరం అమ్మవారిని అన్నపూర్ణ దేవిగా అలంకరించారు సుహాసినిలచే సామూహిక లలితా సహస్రనామ కుంకుమార్చన జరిగింది. విశేష సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.

## మంగళగిరిని క్రీడా హబ్‌గా మార్చడమే మంత్రి నారా లోకేష్ లక్ష్యం



**మంగళగిరి, మేజర్ న్యూస్:** విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ సహకారంతో మంగళగిరి పట్టణం గౌతమి బుద్ధ రోడ్డులోని బిఎమ్‌డబ్ల్యూ కార్ల షోరూమ్ పక్కన గ్రౌండ్‌లో ఈ నెల 9వ తేదీ నుంచి 12వ తేదీ వరకు ఫ్రైడ్ ఆఫ్ మంగళగిరి పేరుతో రాష్ట్ర స్థాయి పురుషులు, మహిళల కబడ్డీ పోటీలను నిర్వహించనున్నట్లు రాష్ట్ర పద్మశాలి వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య తెలిపారు. టోర్నమెంట్‌కు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను నియోజకవర్గ తెలుగుయువత ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం టీడీపీ కార్యాలయం, ఎమ్మెస్సెస్ భవన్‌లో టీడీపీ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నందం అబద్దయ్య, గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ మంగళగిరి నియోజకవర్గాన్ని క్రీడా హబ్‌గా మార్చాలన్న లక్ష్యంతో మంత్రి నారా లోకేష్ సొంత ఖర్చులతో ప్రతి యేటా వివిధ రకాల టోర్నమెంట్స్ నిర్వహిస్తున్నారని చెప్పారు. ప్రతిభ గల క్రీడాకారులు వెలుగులోకి రావడానికి ఇలాంటి లీగ్‌లు ఉపకరిస్తాయని పేర్కొన్నారు. నాలుగు రోజులపాటు జరిగే ఈ టోర్నీలో రాష్ట్ర వ్యాప్తంగా 13 జిల్లాల నుంచి సుమారు 300 మంది క్రీడాకారులు ప్రాతినిధ్యం వహిస్తున్నారని తెలిపారు. పురుషులు, మహిళలకు వేరువేరుగా బహుమతులు ఉంటాయన్నారు. ప్రథమ బహుమతి రూ. లక్ష, ద్వితీయ బహుమతి రూ. 75 వేలు, తృతీయ బహుమతి రూ. 50 వేల నగదు బహుమతులు అందించడం జరుగుతుందన్నారు. ఎటువంటి ఎంట్రీ ఫీజు లేదన్నారు. ప్రతి రోజు సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు పోటీలను నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకీదేవి, మంగళగిరి పట్టణ అధ్యక్షులు దామర్ల రాజు, సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ డైరెక్టర్ తోట పార్థసారథి, తాడేపల్లి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు, తాడేపల్లి మండల అధ్యక్షులు అమరా సుబ్బారావు, గోవాడ దుర్గారావు, షేక్ రియాజ్, మల్లవరపు వెంకట్, పడవల మహేష్, రాయపూడి కిరణ్, వాకా మంగరావు, మహమ్మద్ ఆరిఫ్, తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల అవగాహన అవసరం: ఎస్పీ



**గుంటూరు క్రైం, మేజర్ న్యూస్:** సైబర్ నేరాల పట్ల సమాజంలోని ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ కోరారు. గుంటూరు జిల్లా పోలీసు కార్యాలయం కాన్ఫరెన్స్ హాలులో సైబర్ క్రైమ్స్, ఆన్లైన్ మోసాలపై జిల్లా పోలీసు కంప్యూటర్ సిబ్బందికి శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ శనివారం నిర్వహించారు. గుంటూరు ప్రజలందరూ సైబర్ నేరాలు, ఆన్లైన్ మోసాల పై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పోలీస్ స్టేషన్లో సిబ్బందికి సైబర్ నేరాలపట్ల అవగాహన ముఖ్యమని తెలిపారు. అదే విధంగా సాంకేతిక పరిజ్ఞానంతోనే సైబర్ నేరాలకు అడ్డుకట్ట వేయవచ్చుని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ మాట్లాడుతూ... సైబర్ నేరాలు గురించి సిబ్బందికి కేసు ఇన్వెస్టిగేషన్లో సాంకేతిక పరిజ్ఞానంతో ఏ విధంగా పురోగతి సాధించాలనే శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహిం చడం జరిగిందన్నారు. సైబర్ మోసాలు జరిగినప్పుడు టోల్ ఫ్రీ నంబర్ 1930 సంప్రదించే విధంగా ప్రజలకు అవగాహన అవసరం అని తెలిపారు. కార్యక్రమంలో గుంటూరు టీ ఏ డబ్లూ ఇన్చార్జి సి ఐ నాగమల్లేశ్వర రావు, ఐటీ కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

## వైద్య సేవలు మరింత విస్తరించాలి:కేంద్రమంత్రి పెమ్మసాని

**తెనాలి టౌన్ న్యూస్ :** ప్రభుత్వ వైద్యశాలల్లో, వైద్య సేవలు మరింత విస్తరించాలని, పేదలకు మరింత దగ్గరవ్వాలని, కేంద్ర గ్రామీణాభివృద్ధి మరియు కమ్యూనికేషన్స్ శాఖల సహాయమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, అభిప్రాయపడ్డారు. పట్టణంలోని ప్రభుత్వ జిల్లా వైద్యశాలను అయన సందర్శించారు. ఆయనతో పాటు రాష్ట్ర ఆహార,పౌరసరఫరాల మరియు వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, శనివారం మధ్యాహ్నం తెనాలి ప్రభుత్వ జిల్లా వైద్యశాలలో నిర్వహించిన ఆసుపత్రి అభివృద్ధి సొసైటీ (HDS) సమావేశంలో పాల్గొని, అనంతరం వైద్యశాలలో రోగులకు అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ నాగలక్ష్మి ,సబ్ కలెక్టర్ సంజనా సింహా ,మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న , వైద్యులు మరియు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.